ఆదివారం 19 ఏప్రిల్ 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మహిళలు ఎందులోనూ తక్కువ కాదు. విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఇంటిని సమర్థవంతగా నిర్వహించడంలో మహిళలు ముందున్నారు. దేశంలోనే మొదటిసారిగా మహిళలకు ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. ఆస్తిలో సమానహక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. తర్వాత నేను మహిళల ఆర్థిక ప్రగతికి డ్వాక్రా సంఘాలు స్థాపించాను. మహిళలకు ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. ఎన్డీఏ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.

## మహిళా సాధికారతలో
# ఏపీది అగ్రభాగం



- మహిళల్ని మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటు
- మహిళల ఓట్లు అడిగే పార్టీలు రిజర్వేషన్లు అడ్డుకుంటారా?
- 33శాతం రిజర్వేషన్లు అమలయ్యే దాకా పోరాడతాం
- రాష్ట్రంలో గొడ్డలి పార్టీకి తెలిసింది కూల్చడం, నరకడమే
- ఇక్కడున్నది 1995 సీఎం... వాళ్ల ఆగడాలు సాగనివ్వను
- జూన్‌నాటికి పట్టణాల్లో 100శాతం చెత్త క్లియర్
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం

2



# పునర్వికకు పునర్జన్మ

5

- చిట్టి ప్రాణానికి మంత్రి లోకేష్ కొత్త ఊపిరి
- విదేశాలనుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్
- రూ.16 కోట్ల ఇంజెక్షన్ చేసిన రెయిన్ బో వైద్యులు
- ట్రీట్‌మెంట్ సమయంలో చెంతనేవున్న మంత్రి
- ఫలించిన నెటిజన్లు, ప్రజల ప్రార్థనలు
- పునర్విక ప్రాణాలకు ఢోకా లేదన్న వైద్యులు
- తల్లిదండ్రుల కళ్లవెంట కృతజ్ఞతా బాష్పాలు



పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష పార్టీల చర్యను నిరసిస్తూ నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## నిడదవోలు - దువ్వాడ మధ్య రైల్వేలైన్లు
# నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్



అమరావతి(చైతన్యరథం): తీరప్రాంతంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర రైల్వేశాఖ ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అత్యంత రద్దీగా ఉండే చెన్నై-హౌరా ప్రధాన మార్గంలో భాగంగా, నిడదవోలు నుంచి దువ్వాడ వరకు మూడు, నాలుగో రైల్వేలైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక గణాంకాలు ఈ విధంగా ఉన్నాయి. మొత్తం 198 కిలోమీటర్ల నిర్మాణానికి రూ. 9889కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. క్వాడ్రూప్లింగ్(నాలుగు లైన్ల నిర్మాణం) ద్వారా రైళ్లరద్దీని తగ్గించడం ఈ రైల్వే లైన్ల లక్ష్యం. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలను కవర్ చేస్తుంది.

### పోర్టుల అనుసంధానం, పారిశ్రామికాభివృద్ధికి ఊతం

తూర్పుతీరంలో ఉన్న ప్రధాన ఓడరేవులను ఈ రైల్వే లైన్ అనుసంధానిస్తుంది. దీనివల్ల ఎగుమతులు, దిగుమతులు సులభ తరం అవుతాయి. విశాఖపట్నం,గంగవరం, కాకి నాడ, మచిలీ పట్నం పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది.ప్రస్తుతం ఉన్న సరుకు రవాణాసామర్థ్యం సుమారు 29.04మెట్రిక్ టన్నుల మేర పెరుగుతుందని కేంద్ర రైల్వేశాఖ అంచనా వేసింది.

# స్త్రీజాతికి ద్రోహం చేశారు

**మహిళా బిల్లును అడ్డుకోవటం ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్ డే: సీఎం చంద్రబాబు**

- మహిళల్ని ఓటు అడిగే పార్టీలు సాధికారతను ఎలా అడ్డుకుంటాయి?
- నిడదవోలులో ఎన్డీఏ పక్షాల నిరసన ర్యాలీలో సీఎం చంద్రబాబు

4

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష పార్టీలు మహిళలకు ద్రోహం చేశాయని సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహించారు. విపక్షాల చర్యను నిరసిస్తూ నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. నేతలతో కలిసి సీఎం ఈ నిరసన ర్యాలీలో ప్లకార్డులు చేతపట్టుకుని నడిచారు. మహిళా బిల్లును అడ్డుకున్న రోజును ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణించారు.

విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంనుంచి మొదటి దశ హజ్ యాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రులు ఎన్ఎండి ఫరూక్, కొల్లు రవీంద్ర, మైనారిటీ వ్యవహా రాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్‌బాషా తదితరులు




## త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తూ...



శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఈమేరకు ఎక్స్ పోస్టులో.. "పవన్ కళ్యాణ్ పూర్తి ఆరోగ్యంతో, మరింత శక్తివంతంగా త్వరగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నా. వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకోవాలి. నిత్యమూ రాష్ట్రాభివృద్ధి– ప్రజాసంక్షేమమే ఆశ, శ్వాసగా పనిచేసే మీరు త్వరలో పూర్తి ఆరోగ్యవంతులై ప్రజాసేవకు పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని పేర్కొన్నారు.

చైతన్యరథం





# మహిళా సాధికారతలో ఏపీ ముందుంది

- మహిళల్ని మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటు
- మహిళల ఓట్లు అడిగే పార్టీలు రిజర్వేషన్ బిల్లు అడ్డుకోవడమేంటి?
- 33శాతం రిజర్వేషన్లు అమలయ్యే దాకా పోరాడతాం
- రాష్ట్రంలో గొడ్డలి పార్టీకి తెలిసింది కూల్చడం, నరకడమే
- ఇక్కడున్నది 1995 సీఎం... గొడ్డలి పార్టీ ఆగడాలు సాగనివ్వను
- జూన్ నాటికి పట్టణాల్లో 100శాతం చెత్త క్లియర్
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం

నిడదవోలు (చైతన్య రథం): కాంగ్రెస్ నేతృత్వంలోని మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేదని, కానీ ప్రతిసారీ మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు ఎన్నటికీ మనుగడ సాగించలేవని, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకూ పోరాడతామని స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఆడబిడ్డలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రం బిల్లుపెడితే కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు అడ్డుకున్నాయి. రిజర్వేషన్లు సాధించే వరకూ ఆడబిడ్డలకు అండగా ఉంటాం. కాంగ్రెస్ సహా దాని మిత్రపక్షాలు మహిళ బిల్లును ఎందుకు అడ్డుకున్నారో సమాధానం చెప్పాలి. 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు... నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నాను. ఆనాడు బిల్లు పెట్టేందుకు కాంగ్రెస్ సపోర్టు చేసేందుకు ఒప్పుకోకపోవడంతో విత్ డ్రా చేసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత ప్రధానిగా వాజ్‌పేయి హయాంలో నాలుగుసార్లు బిల్లు తెచ్చారు. ప్రతిసారీ బిల్లు పాస్ కాకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. 2010లో యూపీఏ అధికారంలో ఉండగా మహిళా బిల్లు రాజ్యసభలో ఆమోదించారు. దాన్ని బీజేపీ కూడా సమర్థించింది. కానీ లోక్‌సభకు బిల్లు తీసుకురాకుండా మహిళలకు కాంగ్రెస్ ద్రోహం చేసింది. ప్రధాని మోదీ 2023లో మహిళ రిజర్వేషన్ బిల్లును తీసుకొస్తే అందరూ సహకరించారు. దేశంలోని మహిళలకు సముచిత గౌరవం ఇవ్వాలని ప్రధాని మోదీ పట్టుదలతో బిల్లు తీసుకొస్తే మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎంతవరకూ సమంజసం? చిన్న రాష్ట్రాలు, దక్షణాది రాష్ట్రాలకు డీ లిమిటేషన్‌వల్ల అన్యాయం జరుగుతుందంటున్నారు. ఆ లాజిక్ ఏంటో నాకు అర్థం కావడంలేదు. ప్రస్తుతం ఉన్న సీట్లకంటే 50శాతం పెరుగుతాయని పార్లమెంటు సాక్షిగా హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. వాజ్‌పేయి హయాంలో 1971 లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. మహిళలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. 1996నుంచి 2026 వరకూ 30 ఏళ్లుగా మోసం చేస్తూనే ఉన్నారు. మహిళా బిల్లు ఎప్పుడు పాస్ అవుతుందో ఆ దేవునికే తెలియాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా మేము 2017లోనే అసెంబ్లీలో తీర్మానం చేశాం. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మహిళలకు చేసిన మోసంపై ప్రజా చైతన్యం తీసుకొస్తాం. మహిళలను చట్టసభల్లో చూడాలన్నది నా ఆకాంక్ష. కాంగ్రెస్‌నుంచి వచ్చిన తోక పార్టీ రాష్ట్రంలో ఉంది. వారికి మహిళల సమస్యలు పట్టవు. మహిళలను గౌరవించినప్పుడే సమాజం ముందుకు వెళుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## మహిళల సామర్థ్యాన్ని గుర్తించి గౌరవించాం

"మహిళలు ఎందులోనూ తక్కువ కాదు. విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఇంటిని సమర్థవంతగా నిర్వహించడంలో మహిళలు ముందున్నారు. దేశంలోనే మొదటిసారిగా మహిళలకు ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత నేను మహిళల ఆర్థిక ప్రగతి కోసం డ్వాక్రా సంఘాలు స్థాపించాను. నేడు డ్వాక్రా మహిళలు రూ.50వేల కోట్ల రుణాలు తీసుకుంటు న్నారు. రూ.25వేల కోట్ల కార్పస్ ఫండ్ పొదుపు సంఘాల దగ్గరుంది. మహిళలకు ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. దీంతో వరకట్న సమస్యను పూర్తిగా రూపుమాపాం. ఐటీలో భర్తకంటే భార్యే ఎక్కువగా సంపాదిస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ప్రతి నెలా ఒకటో తేదీన 63లక్షలమందికి పింఛన్లు ఇస్తున్నాం. ఇందుకోసం రూ.33వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తల్లికి వందనం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నాం. స్త్రీ శక్తి కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. ఉద్యోగస్తులు కూడా బస్సులో ఉచిత ప్రయాణం చేస్తూ ఎక్కడికైనా వెళుతున్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## గొడ్డలి పార్టీతో ప్రజలకు ప్రయోజనం శూన్యం

"సుపరిపాలనే కూటమి లక్ష్యం. రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి.దీంతో 23లక్షల ఉద్యోగాలు వస్తాయి. గత ప్రభుత్వం పోలవరం డయాఫ్రంవాల్‌ను గోదావరిలో కలిపేసింది. కేంద్ర సహకారంతో గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించింది. గతంలో రాజధానికి రైతులు 33వేల ఎకరాలు ఇచ్చారు. తాజాగా 10 గ్రామాల రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. మన రాష్ట్రంలో గొడ్డలి పార్టీ ఒకటుంది. పేదలకు కడుపునిండా తిండి పెట్టడానికి వారికి మనసు రాదు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో మనం తెచ్చిన అన్న క్యాంటీన్లను కక్షతో మూసేశారు. ప్రజా ప్రభుత్వంలో 269అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయి. పేదలకు కడుపు నిండా తిండి పెట్టలేని ప్రభుత్వాలు ఉన్నా ఒకటే... లేకపోయినా ఒకటే. గొడ్డలి పార్టీవల్ల ప్రజలకు ఉపయోగం లేదు. గొడ్డలిపార్టీకి తెలిసిందల్లా విధ్వంసం, కూల్చడం, నరకడమే. రాష్ట్రంలో సీబీఎన్, పవన్ కల్యాణ్... కేంద్రంలో నరేంద్ర మోదీ ఉన్నారని వారు గుర్తుంచుకోవాలి. ఎవర్నీ వదిలిపెట్టం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు.

## జూన్‌నాటికి పట్టణాల్లో 100శాతం చెత్త క్లియర్

"రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ముందుకెళ్తోంది. నేను 4వ సారి ముఖ్యమంత్రిగా పని చేస్తున్నాను. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని 15 నెలలుగా నిర్వహిస్తున్నాం. ప్రతి నెలా 3వ శనివారం ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతున్నాను. ఈసారి జలధార-జలహారతి థీమ్‌తో ముందుకొచ్చాం. గత పాలకులు రాష్ట్రాన్ని చెత్తకుప్పగా మార్చేశారు. భూమిపైనే కాదు భూమి లోపల కూడా చెత్త వేశారు. ఎక్కడ చూసిన చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకుపోయింది. ఒక పద్ధతి ప్రకారం పని చేస్తున్నాం. ప్రజల్లోనూ చైతన్యం రావాలి. మన ఇల్లు, మన వీధి, మన ఊరు, మన ఆఫీసు, మన స్కూళ్లు, కాలేజీలు, పబ్లిక్ ప్లేస్‌లు, బీచ్‌లు, ఆలయాలు, పార్కులు పరిశుభ్రంగా ఉండాలి. జపాన్‌లో రోడ్లపై ఒక్క చిన్న పేపర్ ముక్క కూడా కనిపించదు. ఆ స్ఫూర్తి మనలోనూ రావాలి. ప్రతీ రోజూ పట్టణాల్లో 7,527 టన్నులు, గ్రామీణ ప్రాంతాల్లో 1,430 టన్నులు... మొత్తంగా 8,957 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాల్లో 153 లక్షల టన్నుల చెత్తకుగాను, 114 లక్షల టన్నుల చెత్త తొలగించాం. ఈ జూన్ నాటికి 100 శాతం క్లియర్ చేస్తాం. ప్రభుత్వ చర్యలతో పట్టణాల్లో ఇంటింటికీ చెత్త సేకరణ 86శాతం నుంచి 97 శాతానికి పెరిగింది. త్వరలోనే 100 శాతం సాధించేలా ఎలక్ట్రిక్ వాహనాలు తెస్తున్నాం. రాష్ట్రంలో చెత్త ప్రాసెసింగ్ 57 శాతంనుంచి 100 శాతానికి పెంచుతాం. రూ.603 కోట్లతో 107 ఆధునిక ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. అక్టోబర్ నాటికి ఇవన్నీ పని చేస్తాయి. స్వచ్ఛ రథాలు, గ్రీన్ షాప్స్ ద్వారా చెత్తను ఆదాయంగా మారుస్తున్నాం. రాష్ట్రంలోని 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నాం. ఇప్పటి వరకు 12,371 గ్రామాలు ఠాణఖీం కి చేరుకోగా, సెప్టెంబర్‌కి అన్ని గ్రామాలను ఠాణఖీం గా చేస్తాం. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఉండాలి. ప్రతి ఒక్కరూ వంటింటి వ్యర్థాలను కిచెన్ గార్డెన్ కు ఉపయోగించుకోవాలి. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి... 7.14 లక్షల కిచెన్ గార్డెన్స్, 1 లక్ష సోక్ పిట్స్, 8,000 కమ్యూనిటీ సోక్ పిట్స్, 100 కి.మీ. మ్యాజిక్ డ్రైన్స్ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం. 13 నగరాలకు 71 స్వీపింగ్ యంత్రాలు సమకూర్చాం. మరో 14 యంత్రాలకు టెండర్లు పిలిచాం. 2028 నాటికి 6 ఝెూర్వ్ శీ జుఅవతీస్త్రఎ ప్రాజెక్టులు వస్తున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతంగా ఉన్న గ్రీన్ కవర్‌ను... 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచే లక్ష్యంగా ముందుకెళు తున్నాం. సర్క్యులర్ ఎకానమీలో ఇండస్ట్రియల్ పార్కులు తీసుకొస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి హామీలు

నియోజకవర్గ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల పనితీరుకు సంబంధించిన నివేదికలను వివరించారు. పనితీరు సరిగాలేని అధికారులను వివరణ అడిగారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అధికారులకు సహకరిస్తామని, వారంతా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పరిశ్రమలు తక్కువగా వస్తున్నాయని, ఇక్కడ వ్యవసాయంపైన ఆధారపడే వారు ఎక్కువగా ఉండటమే అందుకు కారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ ప్రాంతంలో ఆక్వా కల్చర్‌వల్ల రైతులకు కొంత వెసులుబాటు వచ్చింది. ఆక్వావల్ల పొల్యూషన్ లేకుండా చర్యలు తీసుకుంటాం. కుళాయి ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందిస్తాం. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత. స్థానికంగా చిన్న కాశిరేవు వంతెన పునర్నిర్మాణం చేపడతాం. ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తాం. ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆస్పత్రిగా మారుస్తాం. ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి చేస్తాం. కంసాలిపాలెంనుంచి మాధవవరం వరకు వంతెన నిర్మాణం, ఎర్ర కాలువ గండ్లు పూడ్చివేతతోపాటు రహదారుల నిర్మాణం, టిడ్కో ఇళ్లు పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు రామానాయుడు, కందుల దుర్గేష్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి సహా పలువురు ఉన్నతాధికారులు, నేతలు పాల్గొన్నారు.



చైతన్యరథం






తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. కార్యక్రమంలో భాగంగా మలకోడు సరస్సును పరిశీలించి పునరుద్ధరణ, వాకింగ్ ట్రాక్ ప్రణాళికపై అధికారులతో సమీక్షించారు. వాటర్ హైసింథ్ సాయంతో తయారు చేసే కంపోస్టింగ్ ప్రక్రియను రైతులను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యులు నాచుతో తయారు చేసిన ఉత్పత్తులను ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.













చైతన్యరథం



# మహిళా బిల్లును అడ్డుకోవటం

# ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్ డే

- **రిజర్వేషన్ బిల్లు అడ్డుకుని జాతికి ద్రోహం చేశారు**
- **మహిళల్ని ఓటు అడిగే పార్టీలు సాధికారతను ఎలా అడ్డుకుంటాయి**
- **నిడదవోలులో ఎన్డీఏ పక్షాల నిరసన ర్యాలీలో సీఎం చంద్రబాబు**

నిడదవోలు (చైతన్య రథం): పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష పార్టీలు జాతికి ప్రత్యేకించి మహిళలకు ద్రోహం చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ బిల్లును అడ్డుకున్నందుకు నిరసనగా నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నేతలతో కలిసి సీఎం ఈ నిరసన ర్యాలీలో ప్లకార్డులు చేతపట్టుకుని నడిచారు. మహిళా బిల్లును అడ్డుకున్న రోజును ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు మహిళా ద్రోహులని పేర్కొన్నారు. మహిళా సమాజానికి ప్రతిపక్షంలో ఉన్న రాజకీయ పార్టీలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల్ని ఓటు బ్యాంకుగా చూసే రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని సీఎం అన్నారు. మూడు దశాబ్దాల మహిళా రిజర్వేషన్ కలను ప్రతిపక్ష పార్టీలు చెరిపేశాయని పేర్కొన్న ముఖ్యమంత్రి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవటం మహిళలకు ద్రోహం చేయడమేనని అన్నారు. ఎన్డీఏ పక్షాలతో కలిసి నిరసన ర్యాలీ అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో నిన్నటి రోజు ఓ బ్లాక్ డే. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు వస్తాయని సుదీర్ఘ కల సాకారం అవుతుందని భావించాం. పార్లమెంటు, అసెంబ్లీలోనూ 33 శాతం మహిళల్ని ప్రజాప్రతినిధులుగా చూస్తామని అనుకున్నాం. మహిళల్ని గౌరవించటం భారత సంస్కృతిలో భాగం. నిన్న పార్లమెంటులో దీనికి భిన్నంగా జరిగింది. విపక్షాల వైఖరికి నిడదవోలులో ఎన్డీఏ పక్షాలు నిరసన ర్యాలీ నిర్వహించాం. మహిళలంతా బయటకు వచ్చి వారికి నిరసన తెలియాలని పిలుపు ఇస్తున్నాను. దక్షిణాదికి, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధాని, హోంమంత్రి పార్లమెంటు సాక్షిగా హామీ ఇచ్చారు. 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెప్పారు. ఏపీలో కూడా 50 శాతం మేర సీట్లు పెరుగుతాయి. ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ అజెండా కోసం ఈ దుర్మార్గం చేశాయి. దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ కోసం పోరాడుతున్నాం. దీనిని అడ్డుకోవటం క్షమించరాని నేరం. ఆడబిడ్డలంటే కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలకు ఇంత చులకనా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

## విద్రోహంపై ఇంటింటికీ ప్రచారం

"నిన్న జరిగిన విద్రోహాన్ని ప్రతీ ఇంటికి తీసుకెళ్తాం. ఇవాళ చేపట్టిన నిరసన ఆరంభం మాత్రమే. దీనిపై పవన్ కల్యాణ్‌నూతో మాట్లాడాను. ఎన్డీఏ పక్షాలతోపాటు ఇతర పార్టీలు కూడా కలిసి రావాలి. మహిళలను ఓటు అడిగే పార్టీలు మహిళా సాధికారతను అడ్డుకుంటాయా? 2017లో టీడీపీ అధికారంలో ఉండగా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించాం. కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు బిల్లు కూడా తీసుకురాలేక పోయారు. 2029లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశంతోనే సవరణ బిల్లు తీసుకు వచ్చారు. కాంగ్రెస్ నేతృత్వంలోని పార్టీలన్నీ ఈ బిల్లుకు 2/3 మంది సభ్యుల మద్దతు రాకుండా అడ్డుకున్నాయి. దక్షిణాదికి, ఉత్తరాది రాష్ట్రాలకు ఆన్యాయం జరుగుతుందని ఏవేవో ఆరోపణలు సాకులు చెప్పారు. లేనిపోని సాకులతో బిల్లును డిఫీట్ చేయటం శోచనీయం. ప్రజలు ఎన్నుకుంటేనే చట్టసభల్లోకి వచ్చిన వారు మహిళలకు ద్రోహం చేయటం సరికాదు. జనాభాలో సగం ఉన్న మహిళలు ఏ రంగంలో అయినా సమర్ధంగా పనిచేస్తున్నారు. అలాంటి మహిళలు చట్ట సభలకు వస్తే న్యాయం జరుగుతుందనే ఈ సవరణ బిల్లు తీసుకువచ్చారు. మహిళల ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా బిల్లును అడ్డుకున్నారు. ఏ ముఖం పెట్టుకుని మహిళల్ని ఆ పార్టీలు ఓట్లు అడుగుతాయి.? ఆ పార్టీలు చేసిన ద్రోహానికి డిపాజిట్ కూడా రాకుండా చేయాలి. ఆడబిడ్డలు పైకి వస్తే చూడలేకే ఈ బిల్లును అడ్డు కున్నారు. ఈ వ్యవహారంపై ప్రతీ ఒక్కరినీ చైతన్యం చేసేలా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడతాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఎన్డీఏ పక్షాలు నిర్వహించిన నిరసన ర్యాలీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, జనసేన తరపున మంత్రి కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.









చైతన్యరథం

# పునర్వికకు పునర్జన్మ

- చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా మంత్రి నారా లోకేష్ అలుపెరుగని కృషి
- రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా ఇంజెక్షన్ విదేశాలనుంచి తెప్పించి సాయం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో హైదరాబాద్ రెయిన్ బోలో ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు
- నెటిజన్లు, ప్రజల ప్రార్థనలు- సహాయం ఫలించేందుకు అన్నగా అండగా నిలిచిన లోకేష్
- పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి లోకేష్, వైద్యులు, ప్రజలకు కుటుంబసభ్యుల కృతజ్ఞతలు




హైదరాబాద్ (చైతన్య రథం): కొన్ని నెలల క్రితం మీడియా- సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా.. -సేవ్ పునర్విక.. పునర్వికను కాపాడుకుందాం..-అంటూ లక్షల హృదయాలు స్పందించాయి. చేతనైన సాయం చేశాయి. చేయలేని వారు ప్రార్థించారు. ఇంజెక్షన్ కోసం వెల్లువలా విరాళాలు వచ్చాయి. ఇంకా చిన్నారి చిరునవ్వులు వెలగాలంటే 6 కోట్లు కావాలి..అప్పుడే అందింది మంత్రి నారా లోకేష్ రూపంలో ఆపన్నహస్తం. ఇంకా ఎంత అవసరమైతే అంతా తానే సమీకరిస్తానని, అన్ని విధాలా అండగా ఉంటానని పునర్విక తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా అన్నీ తానై వ్యవహరించిన నారా లోకేష్, పునర్వికకు పునర్జన్మను ప్రసాదించే చికిత్సకు సాయం అందించారు. విదేశాలనుంచి రూ.16 కోట్ల ఇంజెక్షన్ తెప్పించేందుకు సహకరించారు. ఇంజెక్షన్ వేసేటప్పుడు చిన్నారి పునర్విక చెంతనే ఉన్నారు. సాయం అందించిన లక్షలాది మంది ప్రార్థనలు ఫలించాయి. పునర్జన్మ పొందిన పునర్విక అన్నయ్య లోకేష్ చేతుల్లోంచి బోసినవ్వులు చిందిస్తోంది.

అరుదైన స్పైనల్ మస్కులర్ అట్రోఫీ వ్యాధితో బాధపడుతున్న పునర్వికకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అండతో పునర్జన్మ లభించింది. ఇంజెక్షన్‌ను అమెరికానుంచి హైదరాబాద్ రప్పించేందుకు మంత్రి నారా లోకేష్ చేసిన సాయంతో పునర్విక ప్రాణాలు నిలిచాయి.

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రెయిన్ బో పిల్లల ఆసుపత్రిలో ఈ ఉదయం మంత్రి నారా లోకేష్ సమక్షంలో వైద్యులు అమెరికానుంచి తీసుకువచ్చిన జోల్ జెన్ స్మా అనే జీన్ థెరపీ ఇంజెక్షన్‌ను చిన్నారికి ఇచ్చారు. అనంతరం మంత్రి లోకేష్.. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారి ఏడుస్తుండటంతో కొద్దిసేపు ఎత్తుకుని లాలించారు. చిన్నారిని కాపాడటం తన బాధ్యత అని, అన్ని విధాలా అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. లక్షలాది మంది ఆశీస్సులతో పునర్విక ప్రాణాలు కాపాడుకోగలిగామని లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.

### రూ.16 కోట్ల ఇంజెక్షన్ ఒక్కటే మార్గం

కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన ఏడాది వయసున్న పునర్విక ప్రాణాంతకమైన వెన్నెముక కండరాల క్షీణత అనే వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి తండ్రి జంపాల మంగళ సురేష్ కుమార్ క్షవర వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పునర్విక జన్మించి ఆరు నెలలైనా శరీరం కదిలించకపోవడంతో కర్నూలులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కర్నూలు వైద్యుల సలహా మేరకు చిన్నారిని హైదరాబాద్‌లోని రెయిన్ బో చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. పునర్వికకు అరుదైన స్పైనల్ మస్కులర్ అట్రోఫీ సోకిందని, చిన్నారిని రక్షించుకునేందుకు ఉన్న ఏకైక మార్గం రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా అనే ఒకసారి మాత్రమే ఇచ్చే జీన్ థెరపీ ఇంజెక్షన్ అని వైద్యులు తెలిపారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో చిన్నారి తల్లిదండ్రులు సురేష్‌కుమార్, పుష్పావతి ఈ ఏడాది జనవరి నుంచి దాతల సాయం కోరారు. పునర్వికను కాపాడాలంటూ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రతిఒక్కరూ స్పందించి మానవత్వం చాటుకున్నారు. ఫిబ్రవరినాటికి విరాళాల ద్వారా రూ.10 కోట్ల వరకు సమకూరాయి. సాయం కోసం ఎక్స్ ద్వారా చిన్నారి తల్లిదండ్రులు మంత్రి లోకేష్‌ను విజ్ఞప్తి చేశారు. ఆపదలో అండగా నిలిచే మంత్రి నారా లోకేష్.. పునర్విక ఆరోగ్య పరిస్థితిపై తక్షణమే స్పందించారు. పునర్విక బాధ్యత తీసుకుంటానని, చిన్నారిని కాపాడతామని హామీ ఇచ్చారు. దీంతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.

### ఇంజెక్షన్ కోసం మంత్రి లోకేష్ నిరంతర పర్యవేక్షణ

అమెరికానుంచి ఖరీదైన ఇంజెక్షన్‌ను త్వరితగతిన హైదరాబాద్‌కు రప్పించే పనిని తన సిబ్బంది ద్వారా నిరంతరం లోకేష్ పర్యవేక్షించారు. ప్రముఖ ఔషధ కంపెనీ నోవార్టిస్, రెయిన్ బో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులను సమన్వయ పరిచారు. వైద్య పత్రాలు, ఒప్పందాలు పూర్తిచేయడం, ప్రభుత్వ ధృవపత్రాలు, వినతులు తయారీ, చెల్లింపులు, రవాణా అంశాల్లో సహాయ సహకారాలు అందించారు. పునర్విక చికిత్సలో ఎలాంటి ఆలస్యం జరగకుండా మంత్రి లోకేష్ చేసిన కృషితో నిండు ప్రాణాలు నిలిచాయి.

### ఇది పునర్జన్మే..

తాము పునర్వికకు జన్మనిస్తే.. మంత్రి నారా లోకేష్, మానవతా హృదయాల స్పందనతో పునర్జన్మ లభించిందని తల్లిదండ్రులు మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటామని భావోద్వేగంతో చెప్పారు. తమ చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడేందుకు సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటానని లోకేష్ భరోసా ఇచ్చారని తెలిపారు. వైద్యం అందించిన డాక్టర్లు, స్పందించిన ప్రతి హృదయానికి, ప్రార్థించిన ప్రతీ ఒక్కరికీ, సాయం అందించిన ప్రతీ ఒక్కరికీ నమస్కారాలు తెలియజేశారు పునర్విక తల్లిదండ్రులు.






## కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు కేటాయింపు సంతోషం

### ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఏపీకి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు శనివారం ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "ప్రధాని మోదీ అధ్యక్షతన నడిచే ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీకి ధన్యవాదాలు. రాజమండ్రి (నిడదవోలు) -విశాఖపట్నం (దువ్వాడ) 3వ, 4వ రైల్వేలైన్లకు ఆమోదం తెలపడంపై కృతజ్ఞతలు. ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల రైల్వే



వంతెనతో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి ప్రయాణ సమయాన్ని కూడా ఆదా చేస్తుంది. ఈ ప్రాజెక్టులు వివిధ ప్రాంతాల్ని అనుసంధానించి ప్రయాణికులకు, సరుకు రవాణాకు దోహదం చేస్తాయి. అన్నవరం, అంతర్వేది, ద్రాక్షారామంలాంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను కలుపుతూ భక్తులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రావడం సంతోషం. పారిశ్రామికవృద్ధి, ఓడరేవు ఆధారిత ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి ముఖ్యం. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాధన దిశగా ఈ ప్రాజెక్టులు మరో ముందడుగు" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తూ...




అమరావతి (చైతన్య రథం): శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఈమేరకు ఎక్స్ వేదిగా పోస్టు పెడుతూ.. "పవన్ కళ్యాణ్ ఆరోగ్యం గురించి దేవుడిని ప్రార్థిస్తున్నా. వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకోండి పవనన్న. నిత్యమూ రాష్ట్రాభివృద్ధి- ప్రజాసంక్షేమమే ఆశ, శ్వాసగా పనిచేసే మీరు త్వరలో పూర్తి ఆరోగ్యవంతులై ప్రజాసేవకు పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని పేర్కొన్నారు.

చైతన్యరథం

# శనగ రైతులకు ఊరట

- కేంద్రం అనుమతితో కొనుగోళ్ల లక్ష్యం పెంపు
- మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో గ్రీన్ సిగ్నల్
- కేంద్రమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు
- మొక్కజొన్నను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి

విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో శనగ రైతులకు కేంద్రం శుభవార్త చెప్పింది. శనగల కొనుగోళ్ల లక్ష్యం పెంపునకు అంగీక రించింది. రాష్ట్రంలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్క రించే దిశగా మంత్రి అచ్చెన్నాయుడు చొరవ చూపి కేంద్ర వ్యవసా య శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో శనివారం విజయ వాడలోని క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శనగలు, మొక్కజొన్న పంటల పరిస్థితిని సమగ్రంగా వివరించి



రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది రాష్ట్రంలో శనగల సాగు గణనీయంగా పెరిగి మొత్తం సుమారు 7,13,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైందని తెలిపారు. ఇప్పటివరకు 94,500 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు పూర్తయిందని, మిగిలిన పంటను రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని కేంద్రానికి వివరించారు. అదనంగా 1,78,250 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని పెం చాలని కేంద్రాన్ని కోరారు. మంత్రి విజ్ఞప్తికి స్పందించి పీఎస్ఎస్ స్కీం కింద అదనంగా 15,000 మెట్రిక్ టన్నుల శనగలు తక్షణమే కొనుగోలు చేయ డానికి అనుమతి ఇస్తూ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన 68,750 మెట్రిక్ టన్నుల శనగలను కూడా త్వరలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అలాగే మొక్క జొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రస్తుతం కనీస మద్దతు ధర కంటే తక్కువకు పంట అమ్ముకోవాల్సిన పరిస్థి తి ఏర్పడిందని మంత్రి కేంద్రానికి వివరించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. మిర్చి, పొగాకు రైతులు క్రాప్ డైవర్షన్ చేసి మొక్కజొన్న సాగు విస్తీర్ణాన్ని పెంచారని, దీంతో దిగుబడులు అధికంగా వచ్చి నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది ఇరాన్ యుద్ధ ప్రభావం, ఇథనాల్ ఉత్పత్తిలో బ్రోకెన్ రైస్ వినియోగం పెరగడం వల్ల మొక్కజొన్నకు డిమాండ్ తగ్గిన పరిస్థితి ఏర్పడిందని వివరిం చారు. మొక్కజొన్న పంట కొనుగోలు పీడీఎస్ స్కీంలో లేకపోయి నప్పటికీ ప్రస్తుత ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషితో వెంటనే మాట్లాడి మొక్కజొన్న కొనుగోలు అంశంపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

# మైనారిటీలకు అండగా ప్రభుత్వం



- విజయవాడలో హజ్ భవన్ నిర్మిస్తాం
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మక్కాలో ప్రార్థించండి
- హజ్ యాత్రికులను కోరిన మైనార్టీ మంత్రి ఫరూక్
- మొదటిదశలో హజ్‌యాత్ర జెండా ఊపి ప్రారంభం

అమరావతి(చైతన్యరథం): మైనారిటీల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి మొదటి దశలో 156 మంది యాత్రికులు హజ్ యాత్రకు బయలుదేరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున గన్నవరం వద్ద ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్‌లో హజ్ యాత్రికులకు విడిది సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో రాష్ట్ర హజ్ కమిటీ పర్యవేక్షణలో విడిది కేంద్రం నుంచి గన్నవరం విమానాశ్రయం వరకు యాత్రికులను తీసుకువెళ్లేందుకు ప్రత్యేకంగా బస్సులు, కార్గో వ్యాన్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. మొదటి దశలో హజ్‌యాత్రకు మంత్రి ఫరూక్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మైనారిటీ వ్యవహా రాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్‌బాషా, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహమ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్.శ్రీధర్, హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ హజ్ యాత్రికులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో రూ.6090 కోట్ల భారీ బడ్జెట్ మైనార్టీల సంక్షేమానికి కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కు తుందని తెలిపారు. విజయవాడలో అన్ని సౌకర్యాలు, అత్యాధు నిక మౌలిక సదుపాయాలతో హజ్ భవన్ నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, త్వరలోనే నిర్మాణ కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాదిలో రాష్ట్రం నుంచి దాదాపు 2000 మంది హజ్ యాత్రకు బయలు దేరుతు న్నారని అన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి రెండు దశల్లో 333 మంది హజ్‌కి బయలుదేరుతుండగా.. మొదటి దశలో 156 మంది, రెండవ దశలో ఆదివారం 177 మంది మదీనాకు వెళతారని వెల్లడించారు. గన్నవరం నుంచి బయలుదేరే ప్రతి హజ్ యాత్రికునికి కూటమి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు.

### చిత్తశుద్ధికి నిదర్శనం: మంత్రి కొల్లు రవీంద్ర

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావిస్తూ జీవితంలో ఒక్కసారి అయినా మక్కా వెళ్లాలని కోరుకుంటారని, అలాంటి హజ్ యాత్ర ప్రారంభోత్స వానికి హాజరుకావడం ఎంతో సంతో షంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మైనారిటీ వ్యవహారాల సల హాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్‌బాషా మాట్లాడుతూ గన్న వరం విమానాశ్రయం నుంచి బయలు దేరుతున్న యాత్రికులకు విడిది కేంద్రం వద్ద సౌకర్యాలతోపాటు హజ్ యాత్రలో ప్రత్యేకంగా పర్యవేక్షణ ఏర్పాట్లను చేయ డం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చర్చకు రమ్మంటే ఎందుకు పారిపోతున్నారు..

- సీమ ద్రోహులు ఎవరో ప్రజలకు తెలుసు
- ఐదేళ్ల పాలనలో ఒక్కప్రాజెక్టు తెచ్చారా
- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ధ్వజం



అనంతపురం(చైతన్యరథం): సీమ ప్రజలు ఎంతో నమ్మి జగన్ రెడ్డికి బ్రహ్మరథం పడితే ఐదేళ్ల పాలనలో సీమకు చేసింది శూన్యమని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఏదో చేస్తాడని నమ్మి ఓటేసిన రాయలసీమ ప్రజలను మోసం చేశారు. సీమలో రాజకీయ నిరు ద్యోగులు కూటమిగా ఏర్పడి ప్రభుత్వంపై ఆరోపణ లు చేస్తున్నారు. రాయలసీమకు ద్రోహులు ఎవరో ప్రజలకు తెలుసు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు రాయలసీమను ఏ విధంగా అభివృద్ధి చేశారనే విషయంపై ఏ వేదికపైన అయి నా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అసెంబ్లీలో చర్చకి రమ్మంటే జగన్‌రెడ్డి పారిపోతున్నారని ప్రశ్నించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో వారికి చెప్పుకోవడానికి కనీసం ఒక్క ప్రాజెక్టు అయినా ఉందా? సీమలో జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ ఎస్ఎస్, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లను తెలుగు దేశం హయాంలో పూర్తిచేశామని తెలిపా రు. కరువు ప్రాంతమైన సీమకు న్యాయం చేయాలని చంద్రబాబు ఎప్పుడు తపన పడతారు. అవుకు రిజర్వాయర్ ద్వారా పులివెందులకు నీళ్లు ఇచ్చి చీనీ చెట్లను బతికించిన చరిత్ర చంద్రబాబుది. వైసీపీ నేతలు తెరపైకి తెచ్చిన రాయలసీమ లిఫ్టు ను ఎందుకు అమలు చేయలేక పోయారో సమాధానం చెప్పాలనినిలదీశారు. 2014 -19 మధ్య గోరుకల్లు ప్రాజెక్టు పనులు రూ.300 కోట్లతో పూర్తిచేసి నీళ్లు నింపిన చరిత్ర తమదని అన్నారు.కేవలం కమీషన్ కోసం మట్టి పనులు ప్రారంభించినా చరిత్ర మీది. జీఎన్ఎస్, అవుకు రిజర్వాయర్, ఎస్ఆర్‌బీసీ ప్రాజెక్టులను ఎవరు పూర్తి చేశారో చెప్పాలి. రాయల సీమ నిజమైన ద్రోహి జగన్‌రెడ్డి అని మండిపడ్డారు.

### ఇళ్ల స్థలాల పరిశీలన

బనగానపల్లె: ఎస్ఆర్‌బీసీ కాలనీలో ఇళ్ల స్థలాలను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఇళ్ల పట్టాల పంపిణీకి అనువుగా చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనుల్లో భాగంగా స్థానికంగా అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న ఈద్గాను తొలగిం చారు. ఈ నేపథ్యంలో ఈద్గాను తొలగిం చిన ప్రాంతాన్ని ముస్లిం మత పెద్దలతో కలిసి పరిశీలించారు. ఇల్లు లేని అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామన్న హామీ మేరకు స్థానిక ఎస్ఆర్‌బీసీ, దేవా దాయ శాఖ భూముల్లో లెవెల్ క్రాసింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. దాదాపు 3,500 మందికి ఇల్లు లేని నీరు పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్న క్రమంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అధికారికంగా ఎటువంటి అనుమతులు సైతం ఆ నిర్మాణానికి లేకపోవడంతోనే తొలగించాల్సి వచ్చిందని చెప్పారు. మరో అనువైన స్థలాన్ని ఎంపిక చేసి సకల సౌకర్యాలతో ఈద్గాను నిర్మిస్తామని ముస్లిం మత పెద్దలకు హామీ ఇచ్చారు. మరో 15 రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



# టాప్5 రాజధానుల్లో అమరావతి

- స్మార్ట్ పరిశ్రమలతో ఆదాయం పెంపు లక్ష్యం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- సీఎం చంద్రబాబుకు రైతుల ధన్యవాద సభ
- ప్రత్యేక ప్యాకేజీ ప్రకటనపై హర్షం




అమరావతి(చైతన్యరథం): ప్రపంచంలోని ఐదు రాజధానుల్లో ఒకటిగా అమరావతిని నిర్మించాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ వ్యాఖ్యానిం చారు. జగన్ హయాంలో రైతులను అనేక ఇబ్బందులు పెట్టారని ధ్వజమెత్తారు. వైకుంఠపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాజధాని రైతుల ధన్యవాద సభ శనివారం జరిగింది. ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల రైతులను సంతోషపరిచేలా సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన విషయం తెలిసిందే.

### ఆ ప్రతిపాదనపై సీఎంతో చర్చిస్తా..

ముఖ్యమంత్రి నిర్ణయంతో 'థ్యాంక్యూ సీఎం సార్' పేరుతో 4 గ్రామాల రైతులు అభినందన సభ ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన సభకు మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీతో ల్యాండ్ పూలింగ్ ద్వారా తమ భూములు ఇచ్చేందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. వైకుంఠపురం వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీటీడీకి ఇవ్వాలనే ప్రతిపాదనపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి

అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి నిర్మిస్తున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రపంచంలో టాప్ 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతి నిర్మించాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. కేవలం రోడ్ల నిర్మాణం కాకుండా అండర్ గ్రౌండ్‌లోనే మౌలిక వసతులు చేపడుతున్నామని వెల్లడించారు. అమరావతిలో మాదిరిగా కొత్తగా పూలింగ్ చేస్తున్న గ్రామాల్లో రోడ్లు, ఇతర సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. అమరావతికి వరద ముప్పు లేకుండా రిజర్వాయర్లు, కాలువలు డిజైన్ చేశామని వివరించారు. అమరావతికి ఆదాయం వచ్చేలా స్మార్ట్ పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ త్వరగా పూర్తయితే వెంటనే లే ఔట్ డిజైన్ చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

### నిర్దేశిత గడువులోగా ఆయా భవనాలు సిద్ధం చేయాలి

అలాగే, అమరావతి భవనాల నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇంజినీర్లతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో నిర్మిస్తున్న ఐకానిక్ టవర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణ పనులపై చర్చించారు. రాజధానిలో ఐకానిక్ భవనాలతో పాటు 4026 ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తోంది. దాదాపు తుది దశకు పలు భవనాల నిర్మాణాలు చేరుకున్నాయి. నిర్దేశిత గడువులోగా ఆయా భవనాలు, బంగ్లాలను సిద్ధం చేయాలని కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశాలు జారీ చేశారు.

# మహిళలకు కాంగ్రెస్ చారిత్రాత్మక ద్రోహం

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. మహిళా రిజర్వేషన, పునర్వ్య వస్థీకరణ సవరణ బిల్లులకు ప్రతిపక్షాల ప్రతిఘటనను "మహిళ లకు చారిత్రాత్మక ద్రోహం" "దక్షిణ భారతదేశ రాజకీయ స్వరాన్ని బలహీన పరిచే ఉద్దేశపూర్వక ప్రయత్నం" అని మండిపడ్డారు. లోక్‌సభలో మహిళలకు 33% రిజర్వేషన్లు, పార్లమెంటరీ సీట్లలో ప్రతిపాదిత 50% పెంపుదల ఒక సమగ్ర సంస్కరణగా చూడాలని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా, భారతదేశ శాసన సంస్థలు నిర్మాణా త్మకంగా పురుషాధిక్యత కలిగి ఉన్నాయి. నూతన సంస్కరణలు దిద్దుబాటు అవుతాయని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల రేటులో స్థిరమైన క్షీణతను ఎత్తిచూపుతూ బిల్లులను అడ్డుకున్న కాంగ్రెస్ తీరును ఆక్షేపించారు.

# ఆకట్టుకున్న మెగా ఫైర్ సర్వీస్ డెమో

- ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు
- పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత




విశాఖపట్నం(చైతన్యరథం): జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా విశాఖ ఆర్‌కే బీచ్ వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫైర్ సర్వీసెస్ విభాగానికి చెందిన డైరెక్టర్ పి.వి.రమణ, డైరెక్టర్(అడ్మిన్) మురళి పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వహించిన మెగా ఫైర్ సర్వీస్ డెమో అతిథులు, నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది పోషించే కీలక పాత్రను అధికారులు వివరించారు. అలాగే వారోత్సవాల భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 14నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అగ్ని ప్రమాదాల సమయంలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను డెమోల ద్వారా వివరించామని చెప్పారు. 2018లో అగ్నిమాపక శాఖకు పరికరాలు కొనుగోలు చేశామని, 2019 నుంచి 2024 వరకు గత ప్రభుత్వం ఈ విభాగాన్ని పట్టించు కోలేదని ఆమె విమర్శించారు. తాజాగా రూ.232 కోట్లతో ఫైర్ వాహనాలను కొనుగోలు చేశామని, వాటిని ముఖ్యమంత్రి ప్రారంభించారని వెల్లడించారు. ఆధునిక సాంకేతికతను వినియో గిస్తూ డ్రోన్లను కూడా ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఎక్కడైె నా విపత్తు సంభవించినప్పుడు ప్రాణాల ను సైతం లెక్కచేయకుండా అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో వివిధ విభాగాల్లో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించిన వారిని హోం మంత్రి సత్కరించారు. అనంతరం అగ్నిమాపక శాఖ అధికారులు హోం మంత్రి అనితను ఘనంగా సత్కరించారు.

## లోకేష్ నాయకత్వానికి జై

# వినుకొండలో టీడీపీలో భారీ చేరికలు

## పసుపు కండువాలు కప్పి స్వాగతించిన ఎమ్మెల్యే ఆంజనేయులు, పరిశీలకుడు అప్పారావు

వినుకొండ (చైతన్యరథం): వినుకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్భుతమైన విజన్, యువనేత నారా లోకేశ్ కార్యకర్తల సంక్షేమం కోసం తీసుకుంటున్న విప్లవాత్మక చర్యలకు ఆకర్షితులై ఇతర పార్టీల నేతలు క్యూ కడుతున్నారు. టీడీపీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా జనవరి నెలలో పార్టీలోకి కార్యకర్తలను చేర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఫిబ్రవరిలో మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో యువ నేత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోకస్ బూత్ పరిశీలకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు బూత్‌స్థాయి



పటిష్టానికి నడుంబిగించారు. ఈ నేపథ్యంలో వినుకొండ రూరల్ మండలం 174వ బూత్ పరిధిలో సుమారు 80మంది వైసీపీ సానుభూతిపరులు, బూత్ ఇన్చార్జిలు టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, అబ్జర్వర్ తుపాకుల అప్పారావు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్తు కేవలం సైకిల్ గుర్తుతోనే సాధ్యమని, కార్యకర్తలకు అండగా నిలిచే లోకేష్ నాయకత్వమే శ్రీరామరక్ష అని నమ్మి తామంతా టీడీపీలో చేరామని చెప్పారు. వినుకొండ గడ్డపై టీడీపీ జైత్రయాత్రకు ఈ చేరికలే నిదర్శనమని స్థానిక నేతలు అన్నారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మాధవరం వన్ గ్రామంలో...

రాజంపేట నియోజకవర్గం సిద్దవటం మండలం మాధవరం వన్ గ్రామ పంచాయతీలోని బూత్ నెంబర్ 35లోని పలువురు వైసీపీకి సంబంధించిన నాయకులు, సిద్దవటం మండల అధ్యక్షులు



రాజశేఖర్ యాదవ్, స్టేట్ డైరెక్టర్ వీరభద్రుడు, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగముని రెడ్డిల ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు సమక్షంలో డాక్టర్ షాహిద్ ఖాన్‌కు సంబంధించిన 15 కుటుంబాలు టీడీపీ అవలంబిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. కార్యక్రమంలో ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజుచేత డాక్టర్ షాహిద్ ఖాన్‌తోపాటు షేక్ నజ్జు, షేక్ చోటు ఖాన్, షేక్ తాజ్ బాషా, షేక్ మస్తాన్, మురాద్, షేక్ హసేన్ బాషా, మూసావలి తదితరులు పార్టీ కండువా కప్పుకొని తెలుగుదేశం కుటుంబంలోకి చేరారు.

చైతన్యరథం

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో

# భూములు తీసుకుని పరిహారం ఇవ్వలేదు

- సదరు వివాదంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- వైసీపీ అండతో వారసత్వ భూమిని కబ్జా చేసిన మునిరెడ్డి.. న్యాయం చేయాలంటూ వినతి
- వైసీపీ నేతల భూ దందా.. కబ్జాదారులకు అధికారుల వత్తాసు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజా వినతుల పరిష్కారవేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి విద్యుత్ శాఖ మంత్రి ఎక్సైజ్,గనులు,భూగర్భ వనరులు శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

అన్నమయ్యజిల్లా పుంగనూరు మండలం నేతిగుట్ల పల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ, జయచంద్ర అర్జీ... 2021లో వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి పీఎల్ఆర్ కంపెనీ ద్వారా నేతిగుట్లపల్లి ప్రాజెక్టు నిర్మాణంకోసం సుమారు 826.90ఎకరాల సారవంతమైన భూమి సేకరించారు. ఏడాదికి మూడు పంటలు పండే భూములను నమ్ముకున్న రైతులు ప్రాజెక్టు కోసం 11 గ్రామాల ప్రజలు తమ జీవనాధారాన్ని వదులుకున్నారు.ముఖ్యంగా ఏటిగడ్డ కమ్మపల్లె వాసులు తమ ఇళ్లు, పొలాలు, పండ్ల తోటలుకోల్పోయి సర్వస్వం కోల్పోయిన స్థితిలో ఉన్నారు. భూములు ఇచ్చి ఐదేళ్లు గడుస్తున్నా గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పరిహారం చెల్లించ లేదు. దీనివల్ల బతుకుదెరువు లేక మేము బెంగళూరు వంటి నగరాలకు వలస వెళ్లి కూలీలుగా మారాము. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు.

తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు చెందిన గుల్‌షాద్ అర్జీ... మా గ్రామంలోని సర్వే నెం.180/8లో గల 0.56 సెంట్ల భూమి మా తల్లి దండ్రుల మాకు వారసత్వంగా వచ్చింది. వారు చని పోయినతర్వాత రాజకీయ అండదండలతో పెద్దేసిగారి చిన్న మునిరెడ్డి అనే వ్యక్తి మా భూమిని ఆక్రమించు కున్నాడు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పార్టీ బలం చూపి మమ్మల్ని కొట్టి భయభ్రాంతులకు గురిచేసి భూమిని లాక్కున్నారు. 2019లో భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ మ్యుటేషన్ కోసం మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేదు. తహసీల్దారు. ఆర్డీవో, కలెక్టర్‌లకు ఎన్నిసార్లు విన్నవించినా న్యాయం జరగలేదు.

కర్నూలు జిల్లా కోడుమూరుకు చెందిన లక్ష్మీదేవి విన్నపం... మా గ్రామ పరిధిలోని సర్వే నెం.467లో నాకు 2.40 ఎకరాల భూమి వుంది. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ బలం ఉన్న కొందరు వ్యక్తులు వైసీపీకి చెందినవారు అందులో 0.90 సెంట్ల స్థలాన్ని దౌర్జన్యంగా వారి పొలంలో కలిపేసుకున్నారు. మా భూమిని సర్వే చేసి, సరిహద్దులు నిర్ణయించమని పలు మార్లు స్థానిక తహశీల్దార్,వీఆర్వో, సర్వేయర్లను వేడుకున్నాను. కానీ వారు "మాకు తెలియదు, ఎక్కడైనా చెప్పుకోండి.. మేము ఏమీ చేయలేము" అని బాధ్యతా రాహిత్యంగా సమాధానం ఇస్తున్నారు.

పల్నాడుజిల్లా నరసరావుపేట మండలం రావిపాడుకు రాములమ్మ విన్నపం...1983లో ప్రభుత్వం నాకు 0.05 సెంట్ల స్థలానికి పట్టా ఇచ్చింది. ఆ పత్రాలు పోవడంతో తిరిగి పట్టా ఇవ్వమని తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరగ్గా కేవలం 0.02½ సెంట్లకు మాత్రమే పట్టా ఇచ్చారు. మిగిలిన సగం స్థలం ఇవ్వకుండా అన్యాయం చేశారు. ఉన్న కొద్దిపాటి స్థలంలో ఇల్లు కట్టుకోకపోతే పట్టా వెనక్కి తీసుకుంటామని తహసీల్దారు బెదిరిస్తున్నారు. నన్ను చూసుకునే మనుమరాలు జ్యోతి పేరుమీద ఆ స్థలాన్ని మార్చమని కోరితే తహసీల్దారు దురుసుగా ప్రవర్తిస్తూ కార్యాలయం నుంచి బయటకు పంపిస్తున్నారు. నా మనుమడి భార్య మేడా అచ్చమ్మ, ఆమె కుమార్తె నాగలక్ష్మి కలిసి నా ఇంటిలోకి చొరబడి నన్ను కొట్టి బయటకు గెంటివేశారు. ఆస్తి కోసం అర్ధరాత్రి వేళ నాపై హత్యాప్రయత్నం కూడా చేశారు. దీనిపై నరసరావుపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు ఏ చర్య తీసుకోలేదు. తనకు రావాల్సిన మిగిలిన 0.02½ సెంట్ల స్థలాన్ని తహసీల్దారే తనను తీసుకోమన్నారని మేడా అచ్చమ్మ చెప్తోంది. అధికారుల అండతో నా సొంత స్థలాన్ని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.

కృష్ణా జిల్లా పెదఅవుటపల్లి గ్రామానికి చెందిన సాయిలీల అర్జీ... మా తాతగారి ఆస్తి మా నాన్నగారి పేరు మీద పాస్ బుక్ మారి ఉంది. మాది ఉమ్మడి కుటుంబం కావడంతో ఆస్తి పత్రాల్లో కూడా అది ఉమ్మడి ఆస్తిగానే నమోదై ఉంది. మా నాన్నగారి మరణంతర్వాత ఆ భూమిని మా అమ్మగారి తమ్ముడు, స్థానిక వీఆర్వో కుమ్మక్కై మాకు తెలియకుండా పాస్ బుక్ మార్పిడి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. మా హక్కును కాపాడుకోవడం కోసం గత ఏడు రోజులుగా ఆహారం కూడా తీసుకోకుండా మండల ఆఫీసులో నిరసన తెలుపుతున్నాను. అయినా ఎలాంటి న్యాయం జరగలేదు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన కాకుమాను రామమోహనరావు వినతి... పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేశపాత్రునిపాలెం గ్రామం శ్రీబాలాజీ నగర్ లే-అవుట్‌లో నా కుమార్తెలు కాకుమాను లావణ్య (ప్లాట్ నెం.304, దస్తావేజు: 1692/1989), కాకుమాను సౌజన్య (ప్లాట్ నెం.305, దస్తావేజు: 1691/1989) పేర్ల మీద మొత్తం 600చదరపు గజాల ఇంటిస్థలం ఉంది.ఇది 1989లోనే సబ్బవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయ్యింది. నా కుమార్తెలు అమెరికాలో స్థిరపడటాన్ని ఆసరాగా చేసుకొని దేశపాత్రునిపాలెం గ్రామానికి చెందిన నగిరెడ్డి రవి కిరణ్, నగిరెడ్డి బాలచందర్, కర్రీ వినోద్‌కుమార్ కుట్ర పన్నారు. మా స్థలానికి నకిలీ దస్తావేజులు సృష్టించి అది వారిదేనని నమ్మిస్తూ ఇతరులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల నేను ఆ స్థలం వద్దకు వెళ్లినప్పుడు కొందరు కొనుగోలుదారులు చూపించిన జిరాక్స్ కాపీల ద్వారా ఈమోసం బయట పడింది. యజమానులు ఇక్కడ లేరనే ధైర్యంతో ఆ ముఠా అక్రమాలకు పాల్పడుతోంది. దీనిపై ప్రశ్నిస్తే ప్రాణహాని కలిగించే అవకాశం ఉంది.

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం ఈపూరు గ్రామానికి చెందిన ప్రభాకరరావు విజ్ఞప్తి... మా గ్రామంలో సర్వే నెం.19/2లో 2.58 ఎకరాలు, రావికంపాడు శివారు క్రాప గ్రామ సర్వే నెం.40లో 4.72 ఎకరాలు ప్రభుత్వ చెరువుగా రికార్డుల్లో నమోదై ఉన్నాయి. ఈ రెండు చెరువులు మధ్యలో కట్టలు లేకుండా ఉమ్మడిగా కలిసి ఉన్నాయి. అయితే చాలాకాలంగా ఈ విలువైన ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకుని వారి అధీనంలో ఉంచుకున్నారు. ఈ విషయమై అనేకమార్లు అర్జీలు ఇచ్చాను. కానీ రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం అరిగెల వారిపల్లి గ్రామానికి చెందిన పూల వెంకటరమణ అర్జీ... మా గ్రామ సర్వే నెం.138/2లో నాకు పట్టా భూమి వుంది. అందులో బోరు వేసి, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. నా పొరుగు పట్టాదారులైన ముని వెంకటరెడ్డి, అనిల్‌కుమార్ నా భూమికి వెళ్లే దారిలో అక్రమంగా బోరు వేసి నన్ను లోపలికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. రాజకీయ పలుకుబడి, ఆర్థిక స్తోమత ఉన్నవారు.. "దారి ఇచ్చేది లేదు, నీకు చేతనైనది చేసుకో" అంటూ నన్ను భయపెడుతున్నారు. భూమి హద్దులు కొలవడానికి నేను సర్వే చలానా కట్టినా సదరు వ్యక్తులు అధికారులను రానివ్వట్లేదు.తహసీల్దారను అడిగితే "మేమేమీ చేయలేము" అని బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తున్నారు.

గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం గ్రామానికి చెందిన జీవన్‌కుమార్ వినతి... నా సహోద్యోగి తొట్టెంపూడి అశోక్ కుమార్ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు వేలానికి వస్తుందని ప్రాధేయడటంతో మానవతా దృక్పథంతో అతడి బాలెనో కారును ఆగస్టు 2024లో రూ.7 లక్షలకు కొనుగోలు చేశాను. దానికి సంబంధించి ఆర్‌సీ, ఇన్సూరెన్స్ నా పేరిట మార్చుకున్నాను. సెప్టెంబరులో కుటుంబంతో కలిసి సాగర్ వెళ్తానని నమ్మించి నా వద్ద కారు తీసుకెళ్లిన అశోక్ కుమార్ తిరిగిఇవ్వకుండా కాలయాపన చేశాడు. తీరా విచారిస్తే ఆ కారును అతడి బంధువైన జొన్నలగడ్డ దివాకర్(లాయర్)కు అప్పు కింద ఇచ్చేసినట్టు తెలిసింది. నా కారు ఇవ్వమని అశోక్‌కుమార్, అతని కుమారుడు ఆదర్శ్‌లను అడిగితే బూతులు తిడుతూ నాపై దౌర్జన్యం చేశారు. పోనీ కారు ఉన్న లాయర్ దివాకర్‌ని అడిగితే.. "కారు ఇస్తే నీపైనే యాక్సిడెంట్ కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని ఒక బాధ్యతాయుతమైన వృత్తిలో ఉండి నన్ను బెదిరించారు. కారు నా వద్దలేకపోయినా గత 8నెలలుగా నేను ఈఎంఐలు కడుతున్నాను. ప్రస్తుతం నా శాలరీ అకౌంట్ ఫ్రీజ్ అవ్వడంతో హోమ్ లోన్, పర్సనల్ లోన్ కట్టలేక కుటుంబం రోడ్డున పడే స్థితికి చేరుకుంది.

పై వాటితోపాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా... మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# స్వచ్ఛ బందరు సాకారానికి కలిసిరావాలి

- ప్రజలు తమ వంతుగా పరిశుభ్రత పాటించాలి
- ప్లాస్టిక్ నిర్మూలనకు అధికారుల కృషి అభినందనీయం
- జలధార-జలహారతిలో మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం(చైతన్యరథం):రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నెలా మూడో శనివారం "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం జిల్లా పరిషత్ సెంటర్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా "జలధార- జలహారతి" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సెంటర్‌లో మంచినీటి చెరువు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నంలో బందరు డంపింగ్ యార్డులో సుమారు లక్ష టన్నులు పేరుకు పోయింది. అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున ముఖ్యమంత్రి పర్యటన సమయంలో చెత్త కొండను చూశాక రాష్ట్రవ్యాప్తంగా ఇలానే ఉందని గుర్తించారు. వీలైనంత త్వరగా రాష్ట్రంలోని చెత్త మొత్తాన్ని తొలగించాలని ఆదేశించారు. మచిలీపట్నంలోని డంపింగ్ యార్డు మొత్తాన్ని శుభ్రం చేసి ఆ ప్రాంతంలో పార్కుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. అదే సమయంలో ఎప్పటికప్పుడు సేకరించే చెత్తను శుభ్రం చేయడం కోసం 13ఎకరాలు కేటాయించాం. అక్కడ ప్రాసెస్ చేసి గుంటూరులోని వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కి తరలించబోతున్నామని తెలిపారు. జిల్లా పరిషత్ సమీపంలోని చెరువువద్ద పార్కు అభివృద్ధికి రూ.2.72కోట్ల నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మోటమర్రి బాబాప్రసాద్, గోపు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### గన్నవరంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర

గన్నవరం నియోజకవర్గం చిన్న అవుటపల్లిలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నా రు. మొన్నటివరకు గన్నవరం నియోజకవర్గం అంటే దోపిడీలు, పార్టీ కార్యాలయాలపై దాడులు, దుర్మార్గాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండేది. కానీ నేడు అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోంది. పరిశ్ర మలకు కేంద్రంగా గన్నవరం నిలుస్తోందని పేర్కొన్నారు.

# పవన్‌కళ్యాణ్‌కు శస్త్రచికిత్స



అమరావతి(చైతన్యరథం): ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌కు శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. శుక్ర వారం ఉదయం తన అధికారులతో పాలనాపరమైన విషయాలపై చర్చిస్తున్న సందర్భంలో తీవ్ర అస్వస్థతకు గుర య్యారు.కొద్ది నెలలుగా ఆరోగ్యపరంగా ఇబ్బందిపడుతున్నారు. దీంతో ఆయన వ్యక్తిగత వైద్యుల సలహాతో శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలతోపాటు ఎంఆర్ఐ కూడా నిర్వహించారు. వాటిని పరిశీలించిన వైద్యులు శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుందని నిర్ణయించి శస్త్రచికిత్స చేశారు. వారంనుంచి పదిరోజులపాటు విశ్రాంతి తర్వాత ఆయన అధికారిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చని డాక్టర్లు తెలిపారు. అయితే దీర్ఘకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుందని, పూర్తి స్వస్థత చేకూరడానికి ఎక్కువ కాలం పడుతుందని డాక్టర్లు చెప్పారు.

### త్వరగా కోలుకోవాలి: పల్లా

ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వైద్యుల సలహా మేరకు చికిత్స పొందిన నేపథ్యంలో త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు ఆకాంక్షించారు. ప్రజా సేవ పట్ల అంకితభావంతో రాష్ట్ర అభివృద్ధి-ప్రజా సంక్షేమంకోసం నిరంతరం కృషిచేస్తున్న పవన్ కళ్యాణ్ వైద్యుల సూచనలను కచ్చితంగా పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

# సాలూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

- మున్సిపల్ పార్కులో స్వచ్ఛత కార్యక్రమం
- పాల్గొన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



విజయనగరం(చైతన్యరథం): స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం (జలమే జీవం)లో భాగంగా సాలూరు పట్టణంలోని డబ్బీవీధిలో కోనేటిగట్టు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రతతో పాటు నీటి వనరుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచా లని పిలుపునిచ్చారు. "జలమే జీవం" అనే భావనతో ప్రతిఒక్కరూ నీటిని సంరక్షించా లని, భవిష్యత్ తరాలకు భద్రంగా అందించాలని సూచించారు. మున్సిపల్ పార్క్‌ను సందర్శించి స్వచ్ఛత కార్యక్రమం లో పాల్గొన్నారు. పార్క్‌లో పెరిగిన పిచ్చి మొక్కలను స్వయంగా తొలగించి పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. పార్క్ చుట్టూ ప్రజలకు నడక మార్గం, వ్యాయామం చేయడానికి రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పార్క్‌లో ఇప్పటికే ఉన్న జిమ్‌కు ఆధునిక వ్యాయామ పరికరాలు, మెరుగైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపయోగంలో లేకుండా ఉన్న జిమ్ సామగ్రిని పార్క్‌లోని ఓపెన్ ఏరియాలో ఏర్పాటు చేసి ప్రజలకు అందు బాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు.

పార్క్‌ను ప్రజలకు ఆరోగ్యకరమైన వినోద స్థలంగా అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా యువత, వృద్ధులు ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల్లో మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు, యువత, మహిళలు కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు.

# పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనానికి శంకుస్థాపన

## పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత



ఎస్.రాయవరం(చైతన్యరథం): ఎస్.రాయవరం మండలం పెనుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.54.70 లక్షల వ్యయంతో నిర్మించబోయే ప్రభుత్వ బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనానికి హోంమంత్రి వంగల పూడి అనిత శనివారం శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మించబడ నున్న ఈ యూనిట్ ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యసేవలు అందుబాటు లోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో పాయకరావుపేట నియోజక వర్గంకు చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్వీ మ్యూజియం ఆధునికీకరణలో మలుపు

## మిగిలిన పనుల పూర్తికి టీసీఎస్ సంస్థ అంగీకారం



తిరుమల(చైతన్యరథం): తిరుమలలోని శ్రీవేంకటేశ్వర(ఎస్వీ)మ్యూజియం ఆధునికీ కరణలో కీలక మలుపు చోటుచేసుకుంది. మిగిలిన పనులను చేపట్టేందుకు టీసీఎస్ సంస్థ అంగీకారం తెలిపింది. ప్రపంచం లోని ప్రఖ్యాత థియోసాఫికల్ మ్యూజి యంలలో ఎస్వీ మ్యూజియం ఒకటి. ఇందులో ఫొటోలు, రాతి శిల్పాలు, ఆయు ధాలు, వాయిద్య పరికరాలు, కంచు విగ్ర హాల గ్యాలరీలు..ఇలా దాదాపు 12 గ్యాల రీలు ఉండేవి. అలాగే క్రీ.శ ఒకటో శతా బ్దం నుంచి 20వ శతాబ్దం వరకు చెందిన అరుదైన కళాఖండాలు ఇక్కడ ప్రదర్శించే వారు. అయితే అంతర్జాతీయ ప్రమాణా లతో ఈ మ్యూజియంను అభివృద్ధి చేయా లని కొవిడ్‌కు ముందు నుంచే భక్తుల అనుమతిని రద్దు చేశారు. మ్యూజియం ఆధునికీకరణ కోసం టీసీఎం సంస్థ దాదాపు రూ.వంద కోట్ల విరాళంతో పనులుచేపట్టగా, ఔటర్ గ్యాలరీని రూ.20 కోట్ల డొనేషన్ పద్ధతిపై ఆధుని కీకరించేం దుకు బెంగళూరుకు చెందిన మ్యాప్ సిస్టమ్స్ సాఫ్ట్‌వేర్ ముందుకొచ్చింది. ఔటర్ గ్యాలరీలో టెంపుల్ ఎక్స్‌పీరియన్స్, సేవా ఎక్స్‌పీరియన్స్, వాహన, సప్తగిరి మల్టీమీడియా గ్యాలరీల ఏర్పాటు చేస్తామ ని మ్యాప్ సిస్టమ్స్ సంస్థ చెప్పినప్పటికీ ఆ పనుల్లో ఏమాత్రం పురోగతి లేకుండా పోయింది. ఐదు జోన్లలో కేవలం ఒక్క జోన్ మాత్రమే చేసి.. మిగిలిన పనుల్లో నిర్లక్ష్యం చూపిన క్రమంలో ఆ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని టీటీడీ ఇటీవల రద్దు చేసుకుంది. అయినప్పటికీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, మ్యూజియం అధికారులు ప్రత్యేక శ్రద్ధతో వీలైనంత త్వరగా మ్యూజియంను భక్తులకు అందు బాటులోకి తేవాలని కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే మ్యాప్ సిస్టమ్స్‌కు కేటాయించి..రద్దు చేసిన పనులను మరొ కరికి అప్పగించాలని టీటీడీ తొలుత భావించినా, ఇప్పటికే దాదాపు రూ.వంద కోట్లతో పనులు పూర్తిచేసిన టీసీఎస్ సంస్థే మిగిలిన ఔటర్ గ్యాలరీల పనులను కూడా చేపడతామని అంగీకారం తెలిపినట్టు తెలిసింది. ఈ క్రమంలో ఈనెల 22వ తేదీన ఓ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఆ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసేలా అధికారు లు ప్రణాళికలు రూపొందించు కుంటున్నారు. రానున్న శ్రీవారి బ్రహ్మోత్సవా ల్లో తొలిరోజున సీఎం చంద్రబాబు చేతులమీదుగా ఎస్వీ మ్యూజియంను ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తేవడానికి టీటీడీ ప్రణాళికి సిద్ధం చేసింది.

# డ్వాక్రా వ్యవస్థ చంద్రబాబు మానసపుత్రిక



- పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నదే లక్ష్యం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- కొండపిలో వీవోఏలకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ

కొండపి(చైతన్యరథం): డ్వాక్రా వ్యవస్థ ముఖ్యమంత్రి చంద్రబాబు మానస పుత్రిక అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం ప్రకాశం జిల్లా కొండపిలో సెర్ఫ్ ఆధ్వర్యం లో వీవోఏలకు 5 జీ స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. నాడు సీఎంగా చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారని గుర్తుచేశారు. పొదుపు సొమ్ము చెల్లింపుల్లో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకత కోసమే 5జీ టెక్నాలజీని తీసుకొచ్చామ న్నారు. రాష్ట్రంలో 25 వేల మంది వీవోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు సులభత రంగా ఉండేందుకు ఈ- నారీ, మన డబ్బులు మన లెక్కలు యాప్‌లు తీసుకొచ్చామని తెలిపారు. మహిళలని ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని వివరించారు.

# ఏపీలో ఐఏఎస్ అధికారుల బదిలీలు

అమరావతి(చైతన్యరథం): నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, జిల్లా పరిపాలనలో సమర్థత పెంచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన ఈ బదిలీల్లో యువ ఐఏఎస్ అధికారులకు కీలకమైన ఐటీడీఏ, జాయింట్ కలెక్టర్ బాధ్యతలను అప్పగించింది. సురపాటి ప్రశాంత్‌కుమార్ పోలవరం జిల్లా జాయింట్ కలెక్ట ర్‌గా బదిలీ అయ్యారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. వైఖోమ్ నిడియాదేవి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. జిల్లా పరిపాలనలో కీలకమైన రెవెన్యూ, అభివృద్ధి పనులను ఈమె పర్యవేక్షించను న్నారు. శుభమ్ నోఖ్వాల్ చింతూరు ఐటీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సంక్షేమం, మౌలిక సదు పాయాల కల్పనపై ఆయన దృష్టి సారించనున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా వెనుకబడిన గిరిజన ప్రాంతాల అభివృద్ధి బాధ్యతను ప్రభుత్వం వైశాలికి అప్పగించింది. బదిలీ అయిన బచ్చు స్మరణ్‌రాజ్‌ను ప్రభుత్వం సాధారణ పరిపా లన శాఖలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. తదుపరి పోస్టింగ్ ఇచ్చే వరకు ఆయన జీఏడీ పరిధిలో ఉంటారు.

### రాయదుర్గంలో బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలు

అనంతపురం(చైతన్యరథం): రాయ దుర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా కాలువ ఫౌండే షన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సందర్శించారు. మాజీ మంత్రి రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, కాలువ ఫౌండేషన్ చైర్మన్ భరత్‌తో కలిసి పాల్గొని కబడ్డీ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం

**●స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రజలు, పరిశ్రమ ప్రతినిధుల సహకారం అవసరం : ఏపీఈఎల్‌సీఎల్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి**




విశాఖపట్నం (చైతన్యరథం): "స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర" లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు కలిసి పనిచేస్తే మాత్రమే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని APELCL ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం విశాఖపట్నంలోని చిప్పడ గ్రామంలో పర్యటించిన ఆయన దివీస్ ల్యాబోరేటరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ యాజమాన్యం, పరిశ్రమ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు కలిసి గ్రామంలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. అనంతరం దివీస్ ల్యాబోరెటరీస్ సీఈటీపీ ప్లాంట్‌ను సందర్శించి, వ్యర్థ జలాల శుద్ధి విధానాలను పరిశీలించారు. APELCL రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్/ యాప్ ద్వారా పరిశ్రమల నుండి వస్తున్న వ్యర్థాల పరిమాణం (మానిఫెస్ట్) ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు అవుతున్న అనే అంశాన్ని పరిశీలించారు. వ్యర్థాలను తరలించే వాహనాలపై అమర్చిన జీపీఎస్ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అని తనిఖీ చేసి, అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. సముద్రంలో విడుదల చేసే వ్యర్థాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి, అవి పూర్తిగా శుద్ధి చేసి పర్యావరణానికి హాని కలగకుండా విడుదల చేస్తున్నారో ప్రత్యక్షంగా పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పరిశీలించారు.

# “జలమే జీవం” నీటి వనరుల పరిరక్షణ అందరి బాధ్యత

**● సాలూరులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



సాలూరు (చైతన్యరథం): స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమం (జలమే జీవం)లో భాగంగా శనివారం సాలూరు పట్టణంలోని డబ్బివీధిలో కోనేటి గట్టు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రతతో పాటు నీటి వనరుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. “జలమే జీవం” అనే భావనతో ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించాలని, భవిష్యత్ తరాలకు భద్రంగా అందించాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మున్సిపల్ పార్క్‌ను సందర్శించి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్క్‌లో పెరిగిన పిచ్చి మొక్కలను స్వయంగా తొలగించి పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పార్క్ అభివృద్ధిపై మంత్రి అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. పార్క్ చుట్టూ ప్రజలకు నడక మార్గం, వ్యాయామం చేయడానికి రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పార్క్‌లో ఇప్పటికే ఉన్న జిమ్‌కు ఆధునిక వ్యాయామ పరికరాలు మరియు మెరుగైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపయోగంలో లేకుండా ఉన్న జిమ్ సామగ్రిని పార్క్‌లోని ఓపెన్ ఏరియాలో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. పార్క్‌ను ప్రజలకు ఆరోగ్యకరమైన వినోద స్థలంగా అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా యువత మరియు వృద్ధులు ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా సదుపాయాలు కల్పించాలని మంత్రి తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల్లో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, యువత, మహిళలు కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు.

# పంచాయితీ పాలనలో ప్రత్యేక అధికారులు తమ ప్రత్యేకత చాటాలి

**● అధికారులకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపు**



పార్వతీపురం (చైతన్యరథం): ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ పాలనలో తమ ప్రత్యేకతను చాటాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో నియమితులైన ప్రత్యేక అధికారులతో, ఎంపీడీవో కే సత్యంతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా అప్పటి ప్రభుత్వ నిర్వాకం వలన సర్పంచులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పల్లెల్లో అభివృద్ధి నిలిచి పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెలు ప్రగతి బాటన పట్టాయని, కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామాలలో రహదారులు, కాలువలు వంటి అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని అన్నారు. ఈ పరిస్థితులలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం మళ్ళీ ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైందని అన్నారు. ప్రభుత్వ చిత్తశుద్ధిని అవగాహన చేసుకుని ప్రత్యేక అధికారులందరూ స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుని ఆరోగ్యం పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణపై శ్రద్ధ చూపాలని అన్నారు. గ్రీన్‌అంబాసిడర్ల వ్యవస్థను వినియోగించి, చెత్త శుద్ధి కేంద్రాల నిర్వహణ బలోపేతం చేసి, గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అందుకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.

# నీటిని సంరక్షించకపోతే భవిష్యత్ తరాలకు ద్రోహం చేసినట్టే

**●నీటి సంరక్షణ మనందరి బాధ్యత : టీడీపీ నేత సియ్యారి దొన్నుదొర**



అరకు (చైతన్యరథం): ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించే బాధ్యతను వ్యక్తిగతంగా తీసుకోవాలని ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సియ్యారి దొన్ను దొర కోరారు. అరకు వేలీ పట్టణంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర – కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జలం– జీవం కాన్సెప్ట్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూగర్భ జలాల ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. భూగర్భ జలాలను మనం రక్షించినప్పుడే మన భవిష్యత్ తరాల వారికి తాగునీటిని అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. భూగర్భ జలాల నిల్వలను పెంచే మార్గాలని అన్వేషించాలని ప్రభుత్వ ఇస్తున్న ఆదేశాలను మనం పాటించాలని చెప్పారు. మనం ఉపయోగించే నీటిని కూడా భూగర్భంలో కలిసేలా అది మళ్లీ పునరుత్పత్తి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందరం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ రోజు మనం నీటిని దుర్వినియోగం చేస్తే భవిష్యత్ తరాల వారికి ద్రోహం చేసినట్లే అవుతుందన్నారు. భూగర్భ జలాల శాతం తగ్గిపోయి నీటి కొరత ఏర్పడకముందే మనమంతా మేల్కోవలసిన అవసరం ఉందన్నారు. నీటి సంరక్షణతోనే సుస్థిర ఆంధ్రప్రదేశ్‌కు మార్గం సుగమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి




ఎస్‌కోట (చైతన్యరథం): ‘స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఎల్.కోట మండలం, సంతపేట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా పారిశుద్ధ్య పనుల్లో పాల్గొని, పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామాలను స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రజలందరూ బాధ్యతగా సహకరిస్తేనే మన గ్రామాలు ఆదర్శంగా మారుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పరిశుభ్రత అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని సూచించారు. ‘స్వర్ణాంధ్ర’ ఆశయాన్ని సాకారం చేసుకునే క్రమంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో AMC చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ఖాసాపేట మాజీ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ ఎంపీటీసీ పిన్నింటి రమేష్ నాయుడు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూ.320 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిన మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

మధురవాడ (చైతన్యరథం): రిజిస్ట్రేషన్ల ఆదాయం ఆయా ప్రాంతాల అభివృద్ధికి అద్దం పడుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 320 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ సందర్భంగా శనివారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కేక్ కట్ చేసి అధికారులను ఆయన అభినందించారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఐటీ.. రియల్ ఎస్టేట్ సంస్థలు.. టూరిజం ప్రాజెక్టులు వస్తున్న నేపథ్యంలో కొనుగోళ్లు, అమ్మకాలు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 15 వేల లావాదేవీలు జరిగాయని, మధురవాడ పరిసరాల్లో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. హైరైజ్ భవంతులే కాకుండా విల్లాల నిర్మాణాలు పెద్దఎత్తున జరుగుతున్నాయని.. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎండాడ స్కై లాంజ్, ఐకానికా గ్రాండ్, వీపీఆర్ ప్రాజెక్టుల ద్వారానే రూ. 400 కోట్ల ఆదాయం వస్తుందన్న అంచనా. ఆదాయంలో మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నెంబర్ వన్గా నిలిపిన జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, సబ్ రిజిస్ట్రార్ చక్రపాణి ఇతర సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు.

# భూగర్భ జలాలు పెంచడంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి

**● ప్లాస్టిక్ తరిమిస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం : ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి**




నరసన్నపేట (చైతన్యరథం): పర్యావరణాన్ని పరిరక్షించాలంటే జల వనరుల కాపాడుకోవాలని, ప్లాస్టిక్‌ని తరిమేసి పరిసరాలు పరిశుభ్రంగా ప్రతి ఒక్కరు ఉంచుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. శనివారం జలుమూరు మండలం ,అక్కురాడ గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న ఉల్లిపాయ చెరువు చుట్టూ ఉన్న పరిసరాలను పరిశు భ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటి, స్వేచ్ఛ రథాన్ని ప్రారంభించారు. చెత్త ఇస్తే సరుకులు ఇచ్చి స్వచ్ఛరథాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అక్కడున్న గ్రామస్తులతో ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ... వంద రోజుల ప్రణాళికలో భాగంగా జలధార పేరుతో నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత అంటూ ప్రభుత్వ పరిరక్షణకు కృషి చేస్తుందన్నారు. నీటి భద్రత అనేది ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటి వనరులను పరిరక్షించడం, నీటి కాలుష్యాన్ని నివారించి, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేయడం చర్యలు తీసుకోవాలని కోరారు. కాల్వలు, చెరువులు, చెక్ డ్యాములు వంటివి బాగు చేసుకోవాలని, నీటి నిల్వలకు సిద్ధం చేసుకోవాలన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# సమాజంలో సంపూర్ణ మార్పుకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

●త్వరలో 230 కోట్ల రూపాయలతో పైపులైన్ ద్వారా గోదావరి జలాల పంపిణీ

●ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టీకరణ



ఏలూరు (చైతన్యరథం): సమాజంలో సంపూర్ణమైన మార్పునకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం దోహదపడుతుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభిప్రాయపడ్డారు. త్వరలో 230 కోట్ల రూపాయలతో పైపులైన్ ద్వారా గోదావరి జలాలను ఏలూరు నగర ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన ప్రకటించారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రతినెలా 3వ శనివారం క్రమం తప్పకుండా లక్ష్యసాధన దిశగా కొనసాగుతోంది. దీనిలో భాగంగా ఈ శనివారం జలధార- జలహారతి అనే థీమ్‌తో స్థానిక 50వ డివిజన్ ఎంఆర్ సి కాలనీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద చేపట్టిన కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి అపూర్వ స్వాగతం లభించింది. ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మార్పు అనేది ఒక్కరోజుతోనే సాధ్యం కాదని, నిరంతర ప్రక్రియ ద్వారానే ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజల్లో స్ఫూర్తిని నింపటం, చైతన్యం కలిగించటం ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. రాష్ట్రంలో భూగర్భ జలమట్టాన్ని పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు నగర ప్రజలకు ఈ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్న లక్ష్యంతో దాదాపు మూడు నెలలు విశేష కృషి చేయటం వల్లనే ప్రస్తుతం ఎటువంటి ఇబ్బంది లేకుండా రెండు పూట్ల నీటిని సరఫరా చేయగలుగుతున్నామని ఆయన పేర్కొన్నారు. నగర ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. అలాగే నగర ప్రజలకు స్వచ్ఛమైన గోదావరి జలాలను అందించాలన్న లక్ష్యంతో 230 కోట్ల రూపాయలతో పైపులైన్ల ఏర్పాటు చేసి, వాటి ద్వారా గోదావరి జలాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.

# స్వచ్ఛ గ్రామాలతోనే స్వర్ణాంధ్ర సాకారం

●కొత్తూరులో ఘనంగా ' స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

●స్వయంగా చెత్త సేకరించి, శ్రమదానం చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



దెందులూరు (చైతన్యరథం): పరిశుభ్రమైన గ్రామాలను నిర్మించుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని సాధించగలమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర” కార్యక్రమంలో భాగంగా, శనివారం పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో నిర్వహించిన "స్వచ్ఛ దెందులూరు" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా కొత్తూరు గ్రామ వీధుల్లో పర్యటించి చెత్తను సేకరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులతో కలిసి శ్రమదానం చేశారు. ఎమ్మెల్యే స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొనడం గ్రామస్తులలో మరింత ఉత్సాహాన్ని నింపింది.

**వాహనాల పంపిణీ - పారిశుధ్య సిబ్బందికి సూచనలు:**

గ్రామాల్లో చెత్త సేకరణను మరింత బలోపేతం చేసేందుకు, ఎమ్మెల్యే చింతమనేని 23 నూతన చెత్త సేకరణ వాహనాలను జెండా ఊపి ప్రారంభించి వివిధ గ్రామాలకు పంపిణీ చేశారు. అనంతరం పారిశుధ్య సిబ్బందితో మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎక్కడా బహిరంగ చెత్త కుప్పలు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త సేకరణ సమయంలోనే తడి చెత్త మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

**ర్యాలీ - ప్రతిజ్ఞ:**

స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, మహిళలు, గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటామని అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.

# ఐకమత్యంతో పనిచేద్దాం... నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం

●పార్టీ శ్రేణులకు సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పిలుపు



సత్తెనపల్లి (చైతన్యరథం): దేశంలో క్రమశిక్షణ అంకితభావం కలిగిన శ్రేణులు తెలుగుదేశం పార్టీ సొంతమని నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వెల్లడించారు. ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదామని పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కాకతీయ కల్యాణ మండపం నందు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశ కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కల్పించారని, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తున్న కార్యకర్తల కృషిని శాసనసభ్యులు కన్నా ప్రశంసించారు. మీరు ఇదే ఉత్సాహంతో నిరంతరం ప్రజాసేవలో ముందుండి, మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అమరావతి రాజధాని రావటంతో మన భూముల విలువలు పెరిగాయని, గత ప్రభుత్వంలో రాజధాని ఎక్కడ అంటే పేరు చెప్పే పరిస్థితి కూడా లేదన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని, ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి అందరికి ఇస్తామని మోసం చేసి ఒక్కరికే పరిమితం చేసిందన్నారు. అన్నదాత సుఖీభవ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు, కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే జగన్ వాటిని చూసి ఓర్వలేక విషప్రచారాలు చేస్తున్నారని కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు.

# అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన హోంమంత్రి అనిత



పాయకరావుపేట (చైతన్యరథం): పాయకరావుపేట నియోజకవర్గంలో శనివారం హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట పట్టణంలో రూ.61లక్షలతో నిర్మించిన అన్న క్యాంటీన్ను ఆమె ప్రారంభించారు. అనంతరం భోజనాలని స్వయంగా వడ్డించి, ప్రజలతో కలిసి భోజనం చేశారు. భోజనాల నాణ్యతపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పేదవారికి మంచి భోజనం అందించడం అన్న క్యాంటీన్ ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. వైసీపీ హయాంలో పేదలకు అన్నం పెట్టె క్యాంటీన్లు మూసేసి పేదల కడుపుకొట్టారని మండిపడ్డారు. పేదలకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.

# ఐదేళ్ల అధికారాన్ని వైసీపీ భూకబ్జాలు, దోపిడీలకే వినియోగించింది

●ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించి ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలని యడ్లపాడు మండలం వంకాయలపాడు గ్రామానికి చెందిన మల్లెల శంకర్, రాజా అహ్మద్ తో పాటు మరికొందరు మాజీమంత్రి ప్రత్తిపాటికి ఫిర్యాదు చేశారు. వంకాయలపాడు పంచాయతీ బోయపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ -18, ఎల్.పీ నెం-2379లోని 52 సెంట్ల ప్రభుత్వ భూమిని వైసీపీనేత, మాజీ ఎంపీపీ బింజు బుల్లెయ్య అప్పటి ప్రభుత్వ పెద్దల అండతో కబ్జా చేశాడని, వారు ప్రత్తిపాటికి తెలియచేశారు. అదే విధంగా సర్వే నెంబర్ 482 డీ/5 లో 2.02 సెంట్ల డొంక పోరంబోకుతో పాటు మొత్తం 3 ఎకరాల 06 సెంట్ల ప్రభుత్వ భూమి, సర్వే నెంబర్ 233లో 15.08 సెంట్ల చుక్కల భూమిని, 33 సెంట్ల ఇతరుల భూమితో మొత్తం 19.87 ఎకరాలను వైసీపీనేతలే ఆక్రమించారని ప్రత్తిపాటికి తెలిపారు. వారు చెప్పింది విని, వారి వినతులు పరిశీలించిన ఎమ్మెల్యే, వెంటనే యడ్లపాడు తహసీల్దార్‌తో ఫోన్లో మాట్లాడారు. క్షేత్రస్థాయికి వెళ్లి రికార్డుల ఆధారంగా భూముల్ని పరిశీలించి, రీసర్వే చేసి అక్రమార్కుల చెరనుంచి ప్రభుత్వ భూముల్ని విడిపించాలని ఎమ్మెల్యే సూచించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు.

**సంక్షేమ పథకాల అమల్లో చంద్రబాబుకు అపార అనుభవం**

సంక్షేమం అమల్లో ప్రభుత్వం అర్హులకు ఎట్టిపరిస్థితుల్లోనూ అన్యాయం చేయదని, ప్రజలకు అవసరమైన పథకాలు అందించడంలో చంద్రబాబుకు అపార అనుభవం ఉందని ప్రత్తిపాటి తెలిపారు. తమకు పింఛన్లు రావడం లేదని పలువురు అర్జీలు అందించిన సందర్భంలో ప్రత్తిపాటిపై విధంగా స్పందించారు. ప్రస్తుతం మొదలైన జనగణనతో అర్హులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ సిబ్బంది తమ ఇళ్లకు వచ్చి, అన్ని ప్రభుత్వ పథకాలు, సేవలపై పూర్తి సమాచారం సేకరిస్తారని, వారికి వాస్తవాలు తెలియచేస్తే, ప్రభుత్వం వెంటనే న్యాయం చేస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# అంబటి రాంబాబు ఓ నీచుడు... అలాంటి వ్యక్తి సభ్యత గురించి మాట్లాడటం సిగ్గుచేటు

● మండిపడ్డ గుంటూరు జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు వేములకొండ




గుంటూరు (చైతన్యరథం): బీసీల గురించి మాట్లాడే ముందు తన చరిత్ర ఎంటో వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు తెలుసుకోవాలని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో బీసీల పేరు చెప్పి దోచుకున్న వ్యక్తులు ఈరోజు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. బీసీ మహిళా ఎమ్మెల్యే అంబటి రాంబాబు వ్యాఖ్యలు దారుణమని, గుంటూరు పశ్చిమ ప్రజలు 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించిన ఎమ్మెల్యే గళ్లా మాధవిని పొలిట్‌బ్యూరోలోకి తీసుకోవడం పూర్తిగా పార్టీ నిర్ణయమని, దీన్ని ప్రశ్నించే నైతిక హక్కు అంబటి రాంబాబుకు లేదన్నారు. బీసీల గురించి మాట్లాడే ముందు తన చరిత్ర చూసుకోవాలని, సత్తెనపల్లిలో సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీ డ్రా పేరుతో డబ్బులు వసూల్ చేసిన అంబటి లాంటి వ్యక్తుల నుంచి మేం నీతులు చెప్పించుకునే స్థితిలో లేమన్నారు. బరితెగించి ప్రవర్తించే వ్యక్తి అంబటి రాంబాబు... ఈ రోజు సభ్యత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వడ్డెర కుటుంబానికి ఇవ్వాల్సిన పరిహారంలో కూడా సగం మొత్తాన్ని లంచంగా అడిగిన నీచుడు అని వేములకొండ శ్రీనివాస్ మండిపడ్డారు. ఎన్ని దొంగ దీక్షలు చేసినా ప్రజలు అంబటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. బీసీ కార్పొరేషన్‌లను నిర్వీర్యం చేసి, ఆదరణ వంటి పథకాలను నిలిపివేసి, బీసీల అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర వైసీపీదేనని అన్నారు.

## విజయవాడ ప్రజాదర్బార్‌కు జననీరాజనం

**◆ప్రజల నుంచి వినతులు స్వీకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధులు దూండి రాకేష్, ఎం.ఎస్. బేగ్**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాదర్బార్' కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం 42వ డివిజన్ పరిధిలో నిర్వహించిన 18వ ప్రజాదర్బార్కు బాధితులు, సామాన్య ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎంపీ ప్రాతినిధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ మరియు ఉమ్మడి కృష్ణా జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

సమస్య ఏదైనా.. పరిష్కారం ఇక్కడే!

ఈ ప్రజాదర్బార్‌లో ప్రధానంగా నివేశన స్థలాలు, రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు, డ్రైనేజీ సమస్యలు మరియు వీధి దీపాలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతి పత్రాలను అందజేశారు. వినతులు స్వీకరించిన అనంతరం అతిథులు అక్కడికక్కడే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా, సకాలంలో పరిష్కారం చూపాలంటూ గట్టిగా ఆదేశించారు.

**ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ మాట్లాడుతూ...** "ఎంపీ కేశినేని చిన్ని అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడు, సామాన్యుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ 18 ప్రజాదర్బార్‌లను నిర్వహించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం" అని పేర్కొన్నారు.

**ఎం.ఎస్. బేగ్ మాట్లాడుతూ..** "విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై ఎంపీ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలు తమ ఫిర్యాదుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చేలా ఈ వేదికను తీర్చిదిద్దారు" అని కొనియాడారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన ప్రజలు తమ గోడు వినేవారు దొరికారని సంతోషం వ్యక్తం చేస్తూ, ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి రూ.25కోట్ల నిధులు

**●అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): ఏపీలో పంచాయతీల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతి నియోజకవర్గానికి 25 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయడం చాలా గొప్ప విషయం అని గుడివాడ ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్న డిప్యూటీ సీఎం, సీఎంకు ప్రజల తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ నుండి గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి మంజూరు కానున్న 25 కోట్ల నిధుల వినియోగంపై అధికారులు, కూటమి నాయకులతో ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. అన్ని గ్రామాలకు సమన్యాయం జరిగేలా, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా, గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ఇప్పటికే గ్రామాల వారీగా ప్రాధాన్యతా పనుల జాబితా సిద్ధం చేశామన్నారు.పారదర్శకంగా ప్రతి రూపాయి ఖర్చు చేస్తామని, అభివృద్ధి పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తి రాలేదని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.

## కేడీసీసీ బ్యాంకుకు ప్రతిష్టాత్మక 9001: 2005 సర్టిఫికేషన్

విజయవాడ (చైతన్యరథం): కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవల నాణ్యతలో విశేష ప్రగతి సాధిస్తూ మరో ప్రతిష్టాత్మక గౌరవాన్ని అందుకుంది. అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (International Organization for Standardization - ISO) నుంచి ISO 9001:2015 సర్టిఫికేషన్ పొందడం ద్వారా బ్యాంక్ తన నాణ్యతా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టుకుంది. ఈ సర్టిఫికేషన్‌ను శనివారం బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాంకు సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ISO సర్టిఫికేషన్ అనేది కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాకుండా, బ్యాంక్‌లో అమలు చేస్తున్న వ్యవస్థలు, పారదర్శకత, సేవల ప్రమాణాలు మరియు వినియోగదారుల సంతృప్తికి ప్రపంచ స్థాయి ముద్ర అని పేర్కొన్నారు. " ISO 9001:2015 సర్టిఫికేషన్ సాధించడం మా బ్యాంక్‌కు గర్వకారణం. ఇది మా సేవల నాణ్యతకు అంతర్జాతీయ గుర్తింపు. రైతులు, ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందించాలనే మా నిబద్ధతకు ఇది ప్రతిఫలం," అని నెట్టెం శ్రీ రఘురాం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి

**●వివో ఏలకు రూ.15 వేల మొబైల్ ఫోన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**●మొబైల్స్‌తో గ్రామస్థాయిలో సేవలు మరింత బలోపేతం**



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలోని వివోఏలు (యానిమేటర్లు, గ్రామ సంఘ సహాయకులు)కు స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు చేతుల మీదుగా ఉచిత మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... డ్వాక్రా సంఘాలకు వివో ఏలు గ్రామస్థాయిలో డిజిటల్ సేవలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వారికి రూ.15 వేలు విలువచేసే మొబైల్ ఫోన్లను ఉచితంగా అందజేస్తుందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం వివోఏలు, వెలుగు అధికారులు సిబ్బంది మెరుగైన సేవలు అందించడం అభినందనీయమన్నారు. 2016లో సీఎం చంద్రబాబునాయుడు వివో ఏలకు ఉచిత సెల్ ఫోన్లు అందజేశారని, తిరిగి ఇప్పుడు ఆయన సీఎంగా ఉన్నప్పుడు మొబైల్ ఫోన్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్స్ ద్వారా డిజిటల్ కమ్యూనికేషన్ మరింత బలోపేతం చేసి గ్రామస్థాయిలో డ్వాక్రా సంఘాలకు మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో పనిచేస్తున్న గ్రామ సంఘ సహాయకులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. మహిళా సాధికారతపై సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్త ఎదగాలి అనేది సీఎం చంద్రబాబు నాయుడు ఆశయమని వెల్లడించారు. ప్రభుత్వం అందించే సేవలను ప్రజలకు మరింత వేగంగా, డిజిటల్ పద్ధతిలో చేరవేయడానికి ఈ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వెలుగు అధికారులు, సిబ్బంది, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలుగు, పారా పట్టి శ్రమధానం చేసిన మంత్రి కొల్లు, ఎమ్మెల్యే యార్లగడ్డ

**●చిన్న ఆవుటపల్లిలో 'జలధార - జల హారతి' కార్యక్రమం**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గం చిన్న ఆవుటపల్లి గ్రామంలో "స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా "జలధార – జల హారతి" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు స్వయంగా పలుగు, పారా పట్టి నీటి గుంతలను తవ్వారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో నీటి యాజమాన్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. భూగర్భ జల మట్టాన్ని సగటున 6 మీటర్లకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్షపు బొట్టును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ మట్టి తవ్వకాలపై ఎంక్వైరీ చేయడం జరిగిందని తెలిపారు.

**ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ...** గన్నవరం అభివృద్ధినే అజెండాగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. గతంలో జరిగిన అక్రమ మట్టి తవ్వకాల కారణంగా చెరువుల్లో ప్రమాదాలు చోటుచేసుకుని 36 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా, మైనింగ్ నిధుల ద్వారా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా పేద ప్రజలు తమ పొలాలు, ఇళ్ల స్థలాలు మెరక చేసుకునేందుకు ట్రాక్టర్ల ద్వారా ఉచితంగా మట్టిని తరలించుకునే అవకాశం కల్పిస్తున్నామని వెల్లడించారు. గన్నవరం ప్రాంతంలో 15 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే సుమారు 9 వేల మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలో కేంద్ర నిధులతో సీ–డాక్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జీవో 30 ద్వారా మంగళగిరి తరహాలో గన్నవరంలో 900 మందికి ఇళ్ల పట్టాలు అందజేసి, మరింత మందికి పంపిణీకి సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

## మహిళా రిజర్వేషన్ అడ్డుకోవడం దేశ అభివృద్ధిని అడ్డుకోవడమే

**● ఆవేదన వ్యక్తం చేసిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం దేశ మహిళల ఆకాంక్షలకు విరుద్ధమని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు తీసుకువచ్చిన చారిత్రక బిల్లును అడ్డుకోవడం అనేది కోట్లాది మహిళల న్యాయమైన హక్కులను కాలరాయడమేనన్నారు. దేశ రాజకీయ వ్యవస్థలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అత్యవసరతను విపక్షాలు అర్థం చేసుకోలేకపోయాయని విమర్శించారు. మహిళలు కేవలం ఓటర్లు మాత్రమే కాదు, పాలనలో కీలక భాగస్వాములని, వారి గొంతుకను వినిపించే వేదికగా ఈ బిల్లు ఎంతో కీలకమని అన్నారు. "మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అనేది సామాజిక న్యాయం, సమానత్వం వంటి రాజ్యాంగ విలువలకు విరుద్ధం. ఇది కేవలం ఒక రాజకీయ నిర్ణయం కాదు, దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టే చర్య" అని గద్దె అనురాధ పేర్కొన్నారు.

## ఈ దొంగ దీక్షలు ఎవరి కోసం... ఎందుకోసం? అంబటి ! : మండిపడ్డ ముత్తినేని

గుంటూరు (చైతన్యరథం): వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు శనివారం గుంటూరులో చేపట్టిన దొంగ దీక్ష ఎందుకోసం? ఎవరికోసం? చెప్పాలని ఈ దీక్షలు చూసి గుంటూరు ప్రజలు చీదరించుకుంటున్నారని గుంటూరు నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు ఉంది కదా అని ప్రగల్భాలు పలకడం మానుకోవాలన్నారు. తనపై ఎవరూ కావాలనే దాడి చేయాలేదని, కేవలం తన నోటి దురుసు కారణంగానే ప్రజలు తిరగబడ్డారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వైసీపీ అధినేత వద్ద మెప్పు పొందేందుకే అంబటి రాంబాబు దొంగ దీక్షలు చేపట్టారని, తనపై దాడికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కారణమని మాట్లాడటం దారుణమన్నారు. అవినీతి రాజకీయ నాయకుల పనిపట్టడానికే పెమ్మసాని చంద్రశేఖర్ రాజకీయాల్లోకి వచ్చారని, జగన్ లా తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకోవడం లేదన్నారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో అంబటి తనను తాను పోల్చుకోవడం మానుకోవాలని, అంబటి అరాచకాన్ని ప్రశ్నించిన బీసీ మహిళ ఎమ్మెల్యే గళ్ళా మాధవిపై దుష్ప్రచారాన్ని ముత్తినేని రాజేష్ ఈ సందర్భంగా ఖండించారు.

# పర్యావరణ హితమే... జీవవైవిధ్యానికి రక్ష

- **ఉదయగిరి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్**



ఉదయగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి నాయకత్వంలో రాష్ట్రాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు పచ్చదనంతో నిండిన వాతావరణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో “స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర” కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ మహత్తర కార్యక్రమం ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందిస్తూ, గ్రామాలు మరియు పట్టణాలను శుభ్రంగా, సుందరంగా మార్చే దిశగా కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమం స్ఫూర్తితో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జలదంకి మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. మండలంలోని ఏటికాలువ ప్రాంతంలో పేరుకుపోయిన గుర్రపు డెక్కలు, చెత్తాచెదారం మరియు ఇతర వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని సమగ్రంగా చేపట్టి, ఆ ప్రాంతాన్ని శుభ్రంగా మార్చేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆరోగ్యకరమైన జీవన విధానానికి పరిశుభ్రమైన వాతావరణం అనంతరం చేపట్టిన శుభ్రత కార్యక్రమంలో భాగంగా ఏటికాలువలోని నీటి వనరులను పునరుద్ధరించే చర్యలు తీసుకొని, చెత్తను పూర్తిగా తొలగించి కాలువను స్వచ్ఛంగా మార్చి, దీని ద్వారా సమీప పొలాలకు సాగునీరు సక్రమంగా అందేలా మార్గం సుగమం చేయబడుతుంది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో పర్యావరణ పరిరక్షణపై చైతన్యాన్ని పెంపొందిస్తూ, గ్రామాభివృద్ధికి ఒక మంచి ఉదాహరణగా నిలిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

# హజ్ యాత్ర సంతోషంగా సాగాలి : ఎమ్మెల్యే నసీర్ ఆకాంక్ష



గుంటూరు (చైతన్యరథం): హజ్ యాత్రికుల ప్రయాణం ఆరోగ్యకంగా, సంతోషదాయకంగా సాగాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం విజయవాడలోని గన్నవరం విమానాశ్రయం నుంచి హాజీలు బయలుదేరుతున్న సందర్భంగా కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎండీ ఫరూక్, మంత్రి కొల్లు రవీంద్ర, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్, ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, హజ్ కమిటీ డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే వారికి భోజన వసతి వంటి అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. హాజీలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున కూటమి ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. గతంలో హైదరాబాద్ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారని, ఈ ఏడాది గన్నవరం నుంచి వెళ్లేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఒక్కొక్క హాజీకి లక్ష రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

**గొడుగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్**

సౌదీలో ఎండలు ఎక్కువగా ఉన్నందుకు హాజీలకు ఉపయోగకరంగా ఉంటాయనే ఉద్దేశంతో గొడుగులు అందించినట్లు ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింల సంక్షేమానికి పెద్దపేట వేసిందని తెలిపారు.

# కందుకూరు పట్టణ అభివృద్ధే ధ్యేయంగా శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు (చైతన్యరథం): కందుకూరు పట్టణ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిరంతరం శ్రమిస్తున్నారు. ఉదయాన్నే వార్డులలో తిరుగుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్న తీరు, అధికారులకు ఆదేశాలిస్తున్న విధానం పట్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గత పాలకుల వైఖరికి భిన్నంగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు... మొదటిసారిగా ప్రజల చెంతకే వెళ్లి, వార్డుల్లో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా సమస్య మూలాలను గుర్తిస్తున్నారు. తద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నదే ఆయన ఆలోచనగా కార్యక్రమం ముందుకు సాగుతోంది. 3వ రోజు పర్యటనలో భాగంగా.... శనివారం పట్టణంలోని 7వ వార్డు పోలీసు పెట్రోల్ బంక్ దగ్గర నుంచి సంతోష్‌నగర్ మీదుగా విక్కిరాలపేట రోడ్డు వరకు కార్యక్రమం సాగింది. తర్వాత 6వ వార్డు బీసీ హాస్టల్ రోడ్డు నుంచి మహమ్మదీయ మసీదు, మక్కా మసీదు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. సుమారు 3 గంటలపాటు మున్సిపల్ కమిషనర్ అనూష, పార్టీ నేతలతో కలిసి వీధుల్లో తిరుగుతూ... డ్రైనేజీ కాలువలు, రోడ్లను పరిశీలించారు. జగన్ ప్రభుత్వంలో కందుకూరు పట్టణంలో ఇసుమంతైనా అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు.

# నీటి భద్రత - భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా జలధార- జలహారతి కార్యక్రమం

- **నెల్లూరు బారాషాహీద్ దర్గా స్వర్ణాల చెరువులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జలధార–జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని బారాషాహీద్ దర్గా స్వర్ణాల చెరువులో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కమీషనర్ నందన్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి మూడోవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరాన్ని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో, అలాగే మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించగలమని, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వంతో పాటు స్థానికంగా ఉన్న ప్రజలపై కూడా ఉందన్నారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్, కో క్లస్టర్ ఇన్‌ఛార్జ్, డివిజన్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం : ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి



కావలి (చైతన్యరథం): నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టారు. శనివారం కావలి పట్టణంలోని మండాది చెరువు వద్ద నిర్వహించిన నీటి వనరుల పునరుద్ధరణ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారెడ్డి స్థానిక చెరువు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. ముఖ్యంగా గుర్రపుడెక్క (వాటర్ హైసింత్) వ్యాప్తి, చెత్త పేరుకుపోవడం, నిర్వహణలో ఉన్న లోపాలపై దృష్టి సారించారు. మున్సిపల్ అధికారులు మరియు పారిశుద్ధ్య సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి ప్రస్తుతం జరుగుతున్న పనులు మరియు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. అవసరమైతే ప్రజలతో కలిసి ఈ పనిలో పాల్గొనాలని సూచించారు. తొలగించిన గుర్రపుడెక్కను వృథాగా పారేయకుండా, దానితో సేంద్రియ ఎరువులు మరియు ఇతర ఉపయోగకరమైన వస్తువులు తయారు చేయవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ... నీటి వనరుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చామని అన్నారు. మండాది చెరువు శుభ్రత మరియు నిర్వహణ కోసం స్థానిక కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తూ, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక నాయకులు మరియు కేడర్ అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# జలధార - జలహారతిలో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్... పులివర్తి నాని శ్రమదానం



చంద్రగిరి (చైతన్యరథం): స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర జలధార – జల హారతి కార్యక్రమం భాగంగా పేరూరు చెరువు వద్ద నీటి సంరక్షణకు సుస్థిర ఆంధ్రకు మార్గం అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. భూగర్భ జలాలను పెంపొందించడం, నీటి భద్రతను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా “జలధార–జలహారతి”. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక చంద్రగిరి నియోజకవర్గం పేరూరు చెరువు వద్ద స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జలధార జలహారతిలో ఎం ఎల్ ఎ పులివర్తి నానితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూగర్భ జలాలను పెంపొందించడం, నీటి భద్రతను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం “జలధార–జలహారతి”. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి జిల్లా వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణంపై ఈ కార్యక్రమం దృష్టి పెడుతుందనీ అన్నారు. ప్రభుత్వం జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా నీటి నిల్వలు పెరిగి... వ్యవసాయానికి, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్నది ఎండాకాలం... వేసవి తాపానికి ప్రజలు, రైతులు ఇబ్బంది పడకూడదన్న ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందన్నారు.. 100 రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో చెరువులను, నీటి కుంటలను కాపాడుకుంటూ నీటి వనరులను పెంచుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. చెరువు కట్ట సంరక్షణకు, జల వనరుల శాఖ అధికారులకు కలెక్టర్, ఎమ్మెల్యే కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. స్వయంగా ఎమ్మెల్యే ద్విచక్ర వాహనంలో కలెక్టర్ ఎక్కించుకొని చెరువుగట్ట పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, జల వనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర ప్రసాద్, సాగునీటి సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు మండలాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**●జిల్లా కలెక్టర్‌కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు నిధులు కేటాయించాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌కి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమె పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌తో పాటు ఎస్పీ సతీష్ కుమార్ లతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇద్దరు అధికారులతో పలు అంశాల గురించి చర్చించారు. ముందుగా కలెక్టరేట్లో కలెక్టర్ శ్యాంప్రసాద్‌తో సమావేశమై నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ముందుగా జలధార కార్యక్రమం కింద చేపట్టాల్సిన పనులు, వాటికి ఖర్చయ్యే నిధుల కేటాయింపులపై మాట్లాడారు. ఉపాధి హామీ నిధులు ఎంతవరకు వీటికి కేటాయించవచ్చన్న అంశాల గురించి చర్చించారు. కనగానపల్లి, రామగిరి చెన్నేకొత్తపల్లి మండలాల్లో కొన్ని కీలక చెరువులకు మరమ్మతులు చేయాల్సి ఉందని.. అలాగే సాగునీటి కాలువల్లో కూడా పనులు చేపట్టాల్సి ఉందని వివరించారు. అలాగే సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నియోజకవర్గంలో కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పేరూరు ప్రాజెక్టు కింద భూములు ఇచ్చిన రైతులకు సంబంధించిన పరిహారంతో పాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అంశాల మీద కలెక్టర్ అనుకూలంగా స్పందించారు. నిధుల విడుదల పై సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్‌తో కూడా భేటీ అయ్యారు. మూడు మండలాల పరిధిలో శాంతిభద్రతలు, అక్కడ పరిస్థితుల గురించి చర్చించారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు చర్చకు వచ్చినట్టు సమాచారం. నియోజకవర్గం ప్రశాంతంగా ఉండటమే తమ లక్ష్యమని.. ఇందుకు పోలీసులు తీసుకునే చర్యలకు తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# నీటి నిల్వలు పెంచడమే జలధార - జలహారతి లక్ష్యం

**●అలూరులో ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి**



ఆలూరు(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార-జలహారతి 100 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి స్థానిక కరిమేలు చెరువును పరిశీలించారు. వర్షపు నీరు సంగ్రహణ చెరువులు, కుంటలు శుభ్రపరచడం, వాటి సంరక్షణ అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ముందుగా గ్రామదేవత శ్రీ చౌడేశ్వరి దేవికి పూజలు నిర్వహించి గంగమ్మకు జలహారతిని ఇచ్చారు. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి జిల్లా వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణంపై ఈ కార్యక్రమం దృష్టి పెడుతుందనీ అన్నారు. ప్రభుత్వం జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా నీటి నిల్వలు పెరిగి.. వ్యవసాయానికి, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చేర్మెన్ మల్లేపల్లి రంగుడు, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప రామారావు నాయుడు, బండిగింజల రంగన్న, గిడ్డయ్య గౌడ్, ఆకుల వీరేష్ వెంకటస్వామి గౌడ్, సర్పంచులు నాగరాజు గౌడ్, వెలమకూరు భాస్కర్, చిన్న రామప్ప, మహేష్ పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన సీఎంఆర్ఎఫ్

**● మంత్రాలయంలో రూ.9.92 లక్షల చెక్కులు అందజేసిన ఎన్. రఘువేంద్రరెడ్డి**



మంత్రాలయం (చైతన్యరథం): ఆపదలో ఉన్న 34 కుటుంబాలకు అండగా నిలిచారు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్. రఘువేంద్రరెడ్డి... సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.9.92 లక్షల సీఎం సహాయానిది చెక్కులను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీఎం సహాయనిధి ద్వారా అనేక పేద, బాధిత కుటుంబాలకు తక్షణ ఉపశమనం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ, అవసరమైన సమయంలో వెంటనే సహాయం అందిస్తున్న నారా చంద్రబాబునాయుడు నాయకత్వం నిజంగా ఆదర్శనీయమన్నారు. ఇలాంటి పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు కొత్త ఆశ, భరోసా కలుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోండి

**● అధినేత జన్మదినాన్ని పురస్కరించుకుని కళ్యాణదుర్గం వ్యాప్తంగా పెద్దఎత్తున రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**



కళ్యాణదుర్గం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని నిలిపిన నాయకుడు, విజనరి లీడర్, ప్రపంచం గర్వించదగిన నాయకుడు, అభివృద్ధి ప్రధాత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు ఈ నెల 20న ఘనంగా నిర్వహించుకుందామని... అదే రోజున ఉదయం 06.00 గంటల నుంచి రెడ్ క్రాస్, ఎన్టీఆర్ ట్రస్ట్ వారి ద్వారా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అందుకు నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పెద్ద ఎత్తున రక్తదానం చేసేలా చూడాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శ్రేణులకు పిలుపు నిచ్చారు. నేడు ప్రజావేదికలో నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ... మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అందుకు మనం ఆయన జన్మదినం రోజున రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మన కళ్యాణదుర్గంలో ప్రజావేదిక నందు 8 వెలమందితో రక్తదానం చేయించి మరి కొంతమందికి ప్రాణదాతలుగా నిలవాలని, అలాగే యువత ఎక్కువ మంది వచ్చి రక్తం ఇచ్చేలా వారిని ప్రోత్సాహించాలని, అలాగే వివిధ శాఖల అధికారులు కూడా విధిగా రక్తం ఇవ్వాలని, ప్రతి ఒక్క రక్త దాతకు కూడా 3 లక్షల రూపాయలు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం, వారికి ఒక బహుమతిగా స్టీల్ వాటర్ బాటిల్ కూడా ఇవ్వడం జరుగుతుందని, రక్తదానం చేసేందుకు వచ్చే వారికి అవసరమైన సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

# భగలముఖి దేవి హోమంలో పాల్గొన్న కాలవ

**● సీఎం చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పది రోజుల పాటు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసుల దంపతుల ప్రత్యేక హెూమాలు**



రాయదర్గం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో నిరంతరం కొనసాగాలని ఆశిస్తూ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సకుటుంబ సమేతంగా చేపట్టిన హోమాలు శనివారం కొనసాగాయి. రాయదుర్గంలోని జంబుకేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న భగలముఖీ దేవి హోమంలో కాలవ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. మొత్తం 10 రోజుల పాటు సాగే ఈ విశేష హోమాలు, పూజలు రానున్న సోమవారంతో ముగియనున్నాయి. రాష్ట్ర అభివృద్ధి పథంలో దైవబలం తోడైతే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయనే విశ్వాసం ప్రజల్లో వ్యక్తమవుతోంది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత క్రమశిక్షణతో జరుగుతున్న ఈ క్రతువు చంద్రబాబు నాయుడుకు ఒక ఆధ్యాత్మిక రక్షణ కవచంలా నిలుస్తుందని భక్తులు విశ్వసిస్తున్నారు. ఆ దేవదేవుడి కరుణ, ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు మరో 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలు అందిస్తారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# అన్న క్యాంటీన్లు మూసేసి పేదల పొట్ట కొట్టిన నరరూప రాక్షసుడు జగన్‌రెడ్డి

**●అన్న క్యాంటీన్ ప్రారంభ సమయంలో వైసీపీ నాయకులు ఎన్నో అడ్డంకులు సృష్టించారు**

**●నేటితో 1000 రోజులు పూర్తి చేసుకున్న పెనుకొండలో ఎన్టీఆర్ అన్న క్యాంటీన్**

**●మంత్రి సవితను ఘనంగా సన్మానించిన కూటమి నాయకులు**



పెనుకొండ (చైతన్యరథం): అన్న కాంటీన్లు మూసేసి పేదల పొట్ట కొట్టిన నరరూప రాక్షసుడు జగన్మోహన్‌రెడ్డి అని మంత్రి సవిత తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ మండల కేంద్రంలో మంత్రి సవిత సొంత నిధులతో ప్రారంభించిన ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవిత క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలకు భోజనం వడ్డించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్ట కొట్టిన నరరూప రాక్షసుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.గతంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెద్ద ఎత్తున అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు తక్కువ ధరకే భోజనం అందించారని ఆమె గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో రూ.5కే భోజనం అందించేలా సొంతంగా క్యాంటీన్లు నిర్వహించామని పేర్కొన్నారు. నేటితో 1000 రోజులు పూర్తి కావడం ఆనందకరమని అన్నారు. అన్నా క్యాంటీన్ ప్రారంభ సమయంలో వైసీపీ నాయకులు ఎన్నో అడ్డంకులు సృష్టించారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లను నిలిపివేసి పేదలకు అన్యాయం జరిగిందని ఆమె ఆరోపించారు. తిరిగి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి పేదల ఆకలి తీర్చారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 267 అన్నా క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు రూ.5కే భోజనం అందిస్తున్నామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా పెనుకొండలో అధికారికంగా అన్నా క్యాంటీన్ ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదే విదంగా త్వరలో గోరంట్ల మండలంలో కూడా సొంత నిధులతో ప్రారంభిచనట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.






## నేడు మిస్సోరీలో 'నాట్స్' ఉచిత వైద్య శిబిరం

**మిస్సోరీ:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS) మిస్సోరీ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రవాస తెలుగువారి కోసం భారీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. మహాత్మా గాంధీ సెంటర్ (MGC) సహకారంతో ఈ శిబిరాన్ని ఏప్రిల్ 19వ తేదీ ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. బాల్విన్‌లోని మహాత్మా గాంధీ సెంటర్ వేదికగా జరిగే శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధీర్ అట్లూరి, వీణ నేతృత్వంలో నిపుణులైన వైద్యులు ఉచితంగా సేవలందిస్తారు.

జనరల్ ఫిజికల్ ఎగ్జామ్, బీపీ చెకప్, బీఎంఐ లెక్కించడం, కొలెస్ట్రాల్ టెస్ట్, బ్లడ్ గ్లూకోజ్, హెచ్‌బీఏ1సీ టెస్ట్, ఈకేజీ పోషకాహార సలహాలు వంటి పరీక్షలను ఉచితంగా చేస్తారు.

వేదిక: మహాత్మా గాంధీ సెంటర్, 727 Weidman Rd, Ballwin, MO 63011.

శిబిరంలో డాక్టర్ సుధీర్ అట్లూరితో పాటు డాక్టర్ దర్సి లక్ష్మణ్‌బాపూజీ, డాక్టర్ నిశాంత్ పొద్దార్, డాక్టర్ వెంకట్ బోడవుల, డాక్టర్ మధు దుక్కిపాటి, డాక్టర్ పాండురంగారావు కోయ తదితర నిపుణులు పాల్గొంటున్నారు.

'నాట్స్' చైర్మన్ కిషోర్ కంచర్ల, ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి నేతృత్వంలో మిస్సోరీ చాప్టర్ బృందం ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.

## 25న 'తెలుగు సంగమం'

**ఓర్లాండో:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS) ఓర్లాండో చాప్టర్ ఆధ్వర్యంలో 'తెలుగు సంగమం' నిర్వహించనున్నారు. స్థానిక తెలుగు వారందరినీ ఒకే వేదికపైకి తీసుకువస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

తేదీ: ఏప్రిల్ 25 (శనివారం)

సమయం: మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వరకు.

వేదిక: 17709 Lake Hancock Blvd, Winter Garden, FL 34787.

నిర్వాహక బృందం: ఈ వేడుకను 'నాట్స్' చైర్మన్ కిషోర్ కంచర్ల, ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి పర్యవేక్షణలో ఓర్లాండో చాప్టర్ టీమ్ నిర్వహిస్తున్నారు.

చాప్టర్ కో-ఆర్డినేటర్: రవికుమార్ రవి


జాయింట్ కో-ఆర్డినేటర్: వేణు మల్ల

ఉమెన్స్ కో-ఆర్డినేటర్: శ్రీదేవి మల్ల

సెక్రటరీ/ZVP: సుమంత్ రామినేని

కమ్యూనిటీ సర్వీసెస్ నుంచి గోలి శ్రీధర్, ఈవెంట్ ఎగ్జిక్యూషన్ నుంచి రాజశేఖర్ అంగ, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ చంద్ర అచంట తదితరులు కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేస్తున్నారు.

ఓర్లాండో, పరిసర ప్రాంతాల్లోని తెలుగు కుటుంబాలందరూ ఈ 'తెలుగు సంగమం'లో పాల్గొని విజయవంతం చేయాలని నాట్స్ ప్రతినిధులు కోరుతున్నారు. మరిన్ని వివరాల కోసం నాట్స్ హెల్ప్‌లైన్ +1-888-4-TELUGU లేదా help-line@natsworld.org ద్వారా సంప్రదించవచ్చు.









### చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా...

## ఖతార్‌లో రక్తదాన శిబిరం

**ఖతార్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖతార్‌లోని తెలుగు దయాస్పోరా సభ్యులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, ఎన్ఆర్ఐ టీడీపీ ఖతార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖతార్‌లోని సీబీఎన్ అభిమానులు, తెలుగు ప్రవాసులు, ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని తమ ప్రియతమ నేతపై అభిమానాన్ని చాటుకున్నారు. తమ అభిమాన నేత జన్మదినాన్ని వేడుకగా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమంగా మార్చామని టీడీపీ ఖతార్ అధ్యక్షుడు గొట్టిపాటి రమణయ్య పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే ప్రజాసేవ కోసమని, ఎక్కడ ఉన్నా తెలుగు ప్రజలకు తోడుగా నిలబడటమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. శనివారం పనిదినం అయినప్పటికీ ఖతార్‌లోని తెలుగు కుటుంబాల నుంచి అనూహ్య స్పందన లభించింది. సుమారు 65 మంది సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు సంస్కృతి, సేవాభావం, సమాజపట్ల బాధ్యతను నిలబెట్టే వేదికగా తెలుగు దయాస్పోరా నిలుస్తోంది. ఖతార్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఐక్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వాలంటీర్లకు, రక్తదాతలకు, భాగస్వామ్య సంస్థలకు రమణయ్య ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శాంతయ్య యలమంచిలి, రవీంద్ర మాగులూరి, కవీంద్ర గాలి, కల్యాణ చక్రవర్తి నార్నే, రమేష్ దాసరి, అంజనేయులు మోడి, అంజనేయులు మాదినేని, అనిల్ మలసాని, లక్ష్మి గొట్టిపాటి, రజని బొందలపాటి, ఎంఎంఎస్ నాయుడు, రియాజ్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వ శిఖరం

## శంకర నేత్రాలయకు అరవింద్ కృష్ణస్వామి భారీ విరాళం: రూ.4.6 కోట్లు ప్రకటించిన మెడ్లిటిక్స్ సీఈవో

**అట్లాంటా:** ప్రముఖ దాతృత్వ సంస్థ శంకర నేత్రాలయ యూఎస్ఏ (SNUSA) అట్లాంటా చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మెడ్లిటిక్స్ (Medlytix LLC) సీఈవో అరవింద్ కృష్ణస్వామి... శంకర నేత్రాలయ సేవా కార్యక్రమాల కోసం ఏకంగా $555,000 (సుమారు రూ.4.6 కోట్లకు పైగా) విరాళంగా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అరవింద్ కృష్ణస్వామి అందించిన ఈ భారీ నిధిని రెండు ప్రధాన కార్యక్రమాలకు కేటాయించనున్నారు.

మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ (MESU): అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు ఒక కొత్త మొబైల్ సర్జికల్ యూనిట్ ఏర్పాటు చేయడానికి $400,000 కేటాయించారు. దీనిని మహారాష్ట్ర లేదా గుజరాత్ రాష్ట్రాల్లో ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

అడాప్ట్-ఎ-విలేజ్ (Adopt-A-Village): 12 గ్రామాల్లో కంటి వైద్య శిబిరాల నిర్వహణకు $155, 000 అందించారు. ఇప్పటికే జార్ఖండ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శిబిరాలు విజయవంతంగా పూర్తయ్యాయి. తదుపరి శిబిరం నెల్లూరు జిల్లాలోని అనుమసముద్రంపేటలో జరగనుంది.

అట్లాంటాలోని క్రౌన్ ప్లాజా హోటల్‌లో జరిగిన 'మీట్ ది గ్రీట్' కార్యక్రమాన్ని ప్రెసిడెంట్ బాలరెడ్డి ఇందుర్తి జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. 'పద్మభూషణ్' డాక్టర్ జగదీష్ షేత్, దాతలు శంకర్ సుబ్రమణియన్, కిషోర్ చివుకుల పాల్గొన్నారు.



అరవింద్ కృష్ణస్వామిని సంస్థ బోర్డ్ ఆఫ్ అడ్వైజర్స్‌లోకి అధికారికంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. స్థానిక శాస్త్రీయ నృత్య అకాడమీల విద్యార్థుల ప్రదర్శనలు, భారత్ నుంచి వచ్చిన ప్రముఖ గాయకుడు రాము (చెన్నై) పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాము ప్రతిభను మెచ్చిన బాల ఇందుర్తి ఆయన్ను "SPB మానసపుత్ర" అని కొనియాడారు.

అరవింద్ కృష్ణస్వామిని సంస్థకు పరిచయం చేయడంలో డల్లాస్ నుంచి వచ్చిన డాక్టర్ రెడ్డి ఉరిమిండి కీలక పాత్ర పోషించారు. 2016లో కేవలం ఏడు చాప్టర్లతో ఉన్న శంకర నేత్రాలయ యూఎస్ఏ నేడు 30 చాప్టర్లకు విస్తరించిందన్నారు. వాలంటీర్ల కృషి, వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్ఎస్ బద్రీనాథ్ ఆశీస్సులతోనే ఇది సాధ్యమైందని బాల ఇందుర్తి పేర్కొన్నారు. అట్లాంటా చాప్టర్ సభ్యులు మూర్తి రేకపల్లి, మెహర్ లంక, వెంకీ నీలం, నీలిమ గడ్డమనుగు పాల్గొని కార్యక్రమ విజయవంతానికి విశేష కృషి చేశారు.

మరిన్ని వివరాలకు లేదా విరాళాలు అందించడానికి... వెబ్‌సైట్: www.sankaranethralayausa.org

టోల్‌ఫ్రీ నెంబరు: (855) 463-8472







# మహిళలు ఎదగడం విపక్షాలకు ఇష్టం లేదు

## అయినా తమ పోరాటం ఆగదన్న ప్రధాని మోదీ



భారత నారీశక్తి ఎదగకుండా విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయి. అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది” అని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ల కోసం ఎంతో కృషి చేసినప్పటికీ.. దురదృష్టవశాత్తూ ఫలితం లేకుండా పోయిందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. డీఎంకే, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు తమ నీచ రాజకీయాల కోసం దీనిని లక్ష్యంగా చేసుకుని అడ్డుకున్నాయని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ ద్వారా తమిళనాడుకు మరిన్ని సీట్లు రావాల్సి ఉండగా డీఎంకే అలా జరగాలని కోరుకోలేదన్నారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని తాను కోరుకున్నానని, మహిళా రిజర్వేషన్ల క్రెడిట్‌ను ప్రతిపక్షాలే తీసుకోవాలని కూడా చెప్పినట్లు గుర్తుచేశారు. సాధారణ మహిళలు ఎదగడాన్ని చూసి డీఎంకే, కాంగ్రెస్లు ఎందుకు ఓర్చుకోలేకపోతున్నాయని ప్రశ్నించారు. ఈ పార్టీలూ అధికారం తమ కుటుంబానికే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు. మహిళా హక్కుల కోసం భాజపా, ఎన్డీయేల పోరాటం కొనసాగుతుందని మోదీ అన్నారు.

## నలుగురు ఉగ్ర నిందితుల అరెస్టు

ఉగ్రవాద భావజాలం కలిగిన నలుగురు వ్యక్తులను దిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఐఈడీ, దానికి సంబంధించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ నలుగురిలో ఇద్దరు.. రద్దీ ప్రదేశాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఐఈడీ అమర్చిన రిమోట్ కంట్రోల్ బొమ్మ కారు తయారీకి యత్నిస్తున్నారని పోలీసులు తెలిపారు. నిఘా ఆధారిత ఆపరేషన్ ద్వారా నిందితుల్లో ఇద్దరు, మోసైట్ అహ్మద్, మహమ్మద్ హమాట్లను మహారాష్ట్రలో, షేక్ ఇమ్రాన్ను ఒడిశాలో, మహమ్మద్ సోహైలు బీహార్లో అరెస్టు చేసినట్లు చెప్పారు. షేక్ ఇమ్రాన్ 2025 డిసెంబర్ లో దిల్లీని సందర్శించి.. ఎర్రకోట, ఇండియా గేట్ సహా కీలక ప్రదేశాల్లో రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు.



# భారత దళాధిపతి చేతిలో యూఎస్ యుద్ధ విమానం

## అమెరికా వైమానిక దళ మేనేజర్‌తో కలిసి విహారం

అమెరికా యుద్ధ విమాన అమెరికా పర్యటన సందర్భంగా భారత వైమానిక దళం చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ ఎఫ్-15 ఈఎక్స్ ఈగల్ యుద్ధ విమానాన్ని నడిపారు. నెవడా వైమానిక స్థావరంలో యూఎస్ వైమానిక దళ మేజర్ మాడ్యూ బెన్సన్ కలిసి అమర్ ప్రీత్ సింగ్ యుద్ధ విమానాన్ని నడుపుతున్న ఫొటోలు తాజాగా బయటకు వచ్చాయి.

ఎఫ్15ను నడపడం ద్వారా ఆ విమాన సామర్థ్యాలను, ఆధునిక యుద్ధాల్లో దాని పాత్రను అమర్ ప్రీత్ సింగ్ మరింత అర్థం చేసుకోగలిగారని అమెరికా సైనిక అధికారులు వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా ఐఏఎఫ్ చీఫ్, అమెరికా వైమానిక దళ యుద్ధ కేంద్రం కమాండర్ బ్రిగేడియర్ జనరల్ డేవిడ్ ఎప్పర్సన్‌తో సహా ఆ దేశ వైమానిక దళంలోని సీనియర్ అధికారులతో చర్చలు జరిపారు. ఏప్రిల్ 10న జరిగిన ఈ భేటీలో ఇరుదేశాల వైమానిక దళాల మధ్య సంయుక్త విన్యాసాలను విస్తరించడం, అధునాతన సాంకేతికతలు, యుద్ధ వ్యవస్థలపై పరస్పర అవగాహనను పెంచుకోవడం వంటి వాటిపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. భారత వైమానిక దళం మరిన్ని ఆధునిక ఆయుధాలను పొందే ప్రయత్నాలకు తమ వైమానిక దళం మద్దతుగా ఉంటుందని యూఎస్ జనరల్ విల్సన్ పేర్కొన్నారు. అమెరికా: వద్ద ఉన్న అత్యాధునిక యుద్ధ విమానాల్లో ఎఫ్-15 ఈఎక్స్ ఈగల్ 11 ఒకటి. దీనిని బోయింగ్ సంస్థ తయారుచేసింది. ఇరాన్‌పై దాడులు చేయడానికి అగ్రరాజ్యం ఈ విమానాలనే వినియోగించింది. ఈ విమానం మాక్ 2.5 గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. 13,381 కిలోగ్రాముల వరకు పేలోడ్ను మోయగలదు.

# విచక్షణాత్మక మనిషితో డేటా ఆధారిత ఏఐ ఎన్నటికీ సమానం కాదు

## కృత్రిమ మేధకు భయపడొద్దని న్యాయాధికారులకు సీజేఐ సూర్యకాంత్ సూచన



కృత్రిమ మేధ అన్ని రంగాల్లోకి శరవేగంగా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో న్యాయవ్యవస్థలో ఏఐ వినియోగంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలంటే అంతర్గత పరిమితులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కర్ణాటక స్టేట్ జ్యుడిషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఏఐ గురించి భయపడొద్దని న్యాయాధికారులకు సూచించారు. “టెక్నాలజీ అనేది సలహాలు ఇవ్వడంలో ఉపయోగపడుతుంది. ఆది మనుషులకు ప్రత్యామ్నాయం కాదు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధను అనుసంధానం చేయాలంటే సమతుల్యతను పాటించాలి. ఏఐతో సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, న్యాయ సంబంధిత విషయాల్లో మూలమైన మానవ మేధస్సు, అనుభవాన్ని ఉపయోగించాలి” అని సీజేఐ అన్నారు.. “క్లిష్టమైన ప్రశ్నలతో ఉన్న ఓ కేసు మీ ముందుకు వస్తే మీరేం చేస్తారు? ఆ సమస్యను పరిష్కరించడానికి మరింత సమయం వెచ్చించి, ఆలోచిస్తారు. ఓపిగ్గా పనిచేస్తారు. అలాంటి కేసును పరిష్కరించాక గొప్ప అనుభూతి పొందుతారు. ఇలాంటి విషయాల్లో ఏఐ సామర్థ్యం సరిపోకపోవచ్చు. అందువల్ల మీరు భయపడాల్సిన పనిలేదు. న్యాయాధికారులు ఉత్పాదకతను మెరుగుపరచడానికి తగిన శిక్షణ తీసుకుంటారు. ఎక్కువ సమయం, శ్రద్ధ కేటాయించి సమర్ధవంతంగా పని చేయగలరు” అని సీజే పేర్కొన్నారు. “ఏఐ డేటా ఆధారంగా పని చేస్తుంది. మనుషులకు ఉండే విచక్షణా శక్తి ఉండదు. అలాగే నిర్ణయాలు తీసుకునేటప్పుడు మనుషుల్లా ఆలోచించలేదు. నైతిక విలువలు, సామాజిక కోణాలతో మమేకమై నిర్ణయాలు తీసుకోలేదు. రాజ్యాంగ నియమాలు, విలువలకు కట్టుబడి కేసులను పరిష్కరించాలి. ఎలాంటి ఉద్వేగాలు లేని ఏఐ వల్ల ఇది సాధ్యం కాదు” అని విశ్లేషించారు.

# బ్యాంకులో ఘరానా చోరీ

## తుపాకులతో బెదిరించి 20 నిముషాల్లో లూటీ చేసిన దుండగులు

మధ్యప్రదేశ్‌లో భారీ చోరీ జరిగింది. బ్యాంకులోకి చొరబడిన నిందితులు.. నగలు, రూ.35 లక్షల నగదుతో పరారయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్లోని సింగ్రౌలిలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర శాఖలోకి శుక్రవారం మధ్యాహ్నం ఐదుగురు. సాయుధులు చొరబడ్డారు. బ్యాంకు సిబ్బంది, వినియోగదారులను తుపాకులతో బెదిరించి బంధించారు. అనంతరం కేవలం 20 నిమిషాల్లోనే బంగారం, వెండి, నగదుతో ఉడాయించారు. మొదట ఇద్దరు వ్యక్తులు వినియోగదారులుగా నటిస్తూ.. బ్యాంకులోకి వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. వారు తుపాకులు తీసి, అక్కడి వారిని బెదిరిస్తుండగా.. మరో ముగ్గురు బ్యాంకులోకి చొరబడ్డారు. వారు పలు రౌండ్లు కాల్పులు జరుపుతూ.. లాకర్ల తాళాలు, నగదు నిల్వలు ఇవ్వమని బ్రాంచ్ మేనేజర్‌ను డిమాండ్ చేశారు. అందుకు అంగీకరించకపోవడంతో అతడిపై దాడి చేసి, తాళాలు లాక్కొని డబ్బు, నగదుతో పరారయ్యారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజ్ సాయంతో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.






# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలతో సమానంగా ఈబీసీలకూ రాయితీలు

## జస్టిస్ అనిల్ క్షేత్రపాల్, జస్టిస్ అమిత్ మహాజన్‌ల ధర్మాసనం సంచలన వ్యాఖ్య

కేంద్రప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు చెందిన అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటగిరీల వారితో సమానంగా వయోపరిమితిలో మినహాయింపు, ఉద్యోగం కోసం మరిన్ని దఫాలు ప్రయత్నించే అవకాశాన్ని పొందలేరని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈడబ్ల్యూఎస్ అభ్యర్థుల ఆర్థిక పరిస్థితి, కుల ప్రాతిపదికన జరిగే వివక్షతో పోల్చదగింది కాదని జస్టిస్ అనిల్ క్షేత్రపాల్, జస్టిస్ అమిత్ మహాజన్ల ధర్మాసనం అభిప్రాయపడింది. వయోపరిమితిలో మినహాయింపు, ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాల సంఖ్యలో సడలింపు అమలు చేస్తూ ప్రభుత్వం రూపొందించిన విధానంలో దురుద్దేశాలు లేవని, అది ఏకపక్షంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా తీసుకున్న చర్య కాదని ధర్మాసనం పేర్కొంది. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర వెనుకబడిన తరగతులతో సమానంగా తమకూ వయోపరిమితిలో, ప్రయత్నాల సంఖ్యలో మినహాయింపు కల్పించాలంటూ కొందరు ఈడబ్ల్యూఎస్ తరగతికి చెందిన వ్యక్తులు దాఖలు చేసిన వ్యాజ్యంపై స్పందిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. సామాజికంగా వెనుకబడిన వర్గాలు, ఆర్థికంగా చితికిపోయిన వర్గాలు ఎదుర్కొనే పరిమితులు సమానమైనవి కావని పేర్కొంది. వెనుకబడిన వర్గంలో జన్మించిన వ్యక్తి దాని పర్యవసానాలను జీవితాంతం అనుభవిస్తాడు, ఆర్థిక పరిస్థితులు జీవితాంతం ఒకేలా ఉండవని న్యాయమూర్తులు తేల్చి చెప్పారు. ఆర్థిక పరిస్థితి కొన్నేళ్లలో లేదా తరం మారితే మారిపోవచ్చు, కానీ కుల వివక్ష అలాంటిది కాదని ధర్మాసనం పేర్కొంది.

# హర్మూజ్.. మళ్లీ మూత



- **తెరుస్తామనిచెప్పి.. గంటల వ్యవధిలోనే మూసేసిన ఇరాన్**
- **అమెరికా వైఖరే కారణమని ఆరోపణ**
- **హర్మూజ్ వద్ద మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు...**
- **సేఫ్‌గా బయటపడిన భారత నౌక**

హర్మూజ్ జలసంధి విషయంలో ప్రపంచానికి ఇరాన్ మరోసారి షాకిచ్చింది. హర్మూజ్‌ను తెరిచినట్ట ప్రకటించిన కొన్ని గంటల్లోనే తిరిగి మూసేసింది. అందుకు –అమెరికా వైఖరే కారణమని ఆరోపించింది. హర్మూజ్ జలసంధిని మూసేస్తున్నట్టు ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. ఇటీవల హర్మూజ్ జలసంధిని అమెరికా దిగ్బంధించిన సంగతి తెలిసిందే. అయితే, ఇరాన్ హర్మూజ్ జలసంధిని తెరిచినప్పటికీ, అమెరికా మాత్రం ఈ దిగ్బంధనాన్ని తొలగించలేదు. పైగా తమ నౌకల్ని అమెరికా అడ్డుకుంటోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని తిరిగి మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. దిగ్బంధనం పేరుతో సముద్రంపై అమెరికా దోపిడీ, దౌర్జన్యానికి పాల్పడుతోందని ఇరాన్ ఆరోపించింది.

అమెరికాతో కుదిరిన ఒప్పందం మేరకు హర్మూజ్‌ను తెరిచామని, అయితే ఈ ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఇరాన్ విమర్శించింది. హర్మూజ్‌ను ఇరాన్ తిరిగి మూసివేడయంతో మళ్లీ గతంలోలాగే ఇరాన్ సెంట్రల్ మిలిటరీ కమాండ్ పూర్తి పర్యవేక్షణ చేపడుతోంది. సముద్ర జలాలపై గట్టి నిఘా ఉంటుందని తెలిపింది. ఇరాన్ నిర్ణయంతో ఈ జలసంధి నుంచి నౌకల రవాణా నెమ్మదించింది. హర్మూజ్‌ను అమెరికా దిగ్బంధించినంతకాలం తాము జలసంధిని మూసివేసి ఉంచుతామని ఇరాన్ ప్రకటించింది. అయితే, ఈ విషయంలో అమెరికా వైఖరి భిన్నంగా ఉంది.

తమతో ఒప్పందం కుదుర్చుకునే వరకు జలసంధి దిగ్బంధనం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇదే సమయంలో ఇరాన్ తమ దేశంలోని పలు ఎయిర్‌పోర్టులను తిరిగి తెరుస్తున్నట్టు ప్రకటించింది. తూర్పుమార్గంలో అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అనుగుణంగా అనుమతులిస్తున్నట్టు ఇరాన్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రకటించింది. హర్మూజ్‌కు సంబంధించి.. దీన్ని ఇంకొంతకాలం ఇలాగే మూసి ఉంచితే ప్రపంచం మళ్లీ సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం. చమురు ధరలు కూడా భారీగా పెరుగుతాయి.

**హర్మూజ్ వద్ద మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు**

ఇదిలావుంటే –హర్మూజ్ వద్ద మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. తాజాగా జలసంధిని దాటేందుకు ప్రయత్నిస్తున్న రెండు నౌకలపై ఇరాన్‌లోని ఐఆర్‌జీసీకి చెందిన గన్ బోట్స్ కాల్పులు జరిపినట్టు సమాచారం. ఎలాంటి హెచ్చరిక, సమాచారం లేకుండానే కాల్పులు జరిగినట్టు నౌకలోని కెప్టెన్లు తెలిపినట్టు బ్రిటన్‌కు చెందిన మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సంస్థ వెల్లడించింది. అయితే, ఈ కాల్పుల్లో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని వివరించింది. మరోవైపు ఇండియాకు చెందిన చమురు నౌక ఒకటి శనివారం హర్మూజ్ జలసంధిని దాటింది.

దేశ్ గరిమ అనే నౌక ఈ జలసంధిని దాటినట్టు అక్కడి ట్రాఫిక్ డాటా ద్వారా తెలిసింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత జలసంధిని దాటిన పదో భారత నౌక ఇది. ఖతార్‌లోని రస్ లాఫ్ఫాన్ పోర్టునుంచి ఈ నౌక ఇండియాకు వస్తోంది. ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ ఒమన్ వద్ద ఈ నౌక ఉన్నట్టు తెలుస్తోంది. మొత్తంగా ఈ రోజు హోర్ముజ్‌నుంచి వివిధ దేశాలకు చెందిన ఎనిమిది నౌకలు దాటినట్టు అంచనా. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేస్తున్నట్టు ప్రకటించడానికి ముందే ఈ నౌకలు ఈ ప్రదేశాన్ని దాటి ఉండొచ్చు. ప్రస్తుతం హర్మూజ్‌ను ఇరాన్ మూసేసిన నేపథ్యంలో మళ్లీ నౌకల రవాణా నిలిచిపోనుంది. హర్మూజ్ ప్రస్తుతం ఇరాన్ మిలిటరీ నియంత్రణలో ఉంది. ఇంకోపక్క లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఆ దేశంతో ఇరాన్ పది రోజులపాటు కాల్పుల ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఒకపక్క ఈ ఒప్పందం ఉన్నప్పటికీ లెబనాన్‌లోని హిజ్బుల్లా తీవ్రవాద సంస్థపై దాడి చేసినట్టు ఇజ్రాయెల్‌కు చెందిన ఐడీఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్) తెలిపింది.

దక్షిణ లెబనాన్‌లోని యెల్లో లైన్ వద్ద ఉన్న తీవ్రవాదులు కాల్పుల విరమణ నిబంధనలు ఉల్లంఘించడంతో తాము దాడులు చేశామని ఇజ్రాయెల్ తెలిపింది. మరోవైపు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజా హెచ్చరిక జారీ చేశారు. ఈ రెండు దేశాల మధ్య పాకిస్తాన్ వేదికగా సోమవారం రెండోదశ చర్చలు జరగనున్న నేపథ్యంలో ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారంలోపు ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకోకపోతే.. మళ్లీ దాడులు చేస్తామని హెచ్చరించారు.



## బీబీని బ్లాక్ చేసి..
# ఫోన్ ఆఫ్ చేయండి
### ట్రంప్‌పై ఇరాన్ సెటైర్లు

హర్మూజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుసగా చేస్తున్న ప్రకటనలపై.. ఇరాన్ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఫోన్ పక్కనపెట్టి.. బీబీ (ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఉద్దేశిస్తూ)ని బ్లాక్ చేయాలంటూ సెటైర్లు వేసింది. హర్మూజ్‌ను శాశ్వతంగా తెరిచి ఉంచేందుకు టెహ్రాన్ అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. ప్రపంచానికి ఇదో గొప్ప రోజుగా అభివర్ణించారు. దీనిపై జింబాబ్వేలోని ఇరాన్ రాయబార కార్యాలయం స్పందిస్తూ.. ట్రంప్‌పై సెటైర్లు వేసింది. 'మీరు మరీ సంతోషంగా ఉన్నట్టు చూపించుకోకండి. హుందాగా ఉండండి' అంటూ ఎక్స్ పోస్టులో పేర్కొంది. హర్మూజ్ జలసంధి, ఇరాన్‌లో పాలన మార్పు అనే ఊహలను ఇకపై వదులుకోవాలని సూచించింది. తమ సమస్యలన్నింటినీ తామే పరిష్కరించుకుంటామని స్పష్టం చేసింది.ఫోన్ ఆఫ్ చేసి విశ్రాంతి తీసుకోవాలని, బీబీని వారంరోజులు బ్లాక్ చేయాలని పేర్కొంది. తేలికైన భోజనం తిని.. హాయిగా నిద్రపోవాలని సూచించింది. ఇక, అమెరికా– ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న మరోసారి చర్చలు జరగనున్నట్టు తెలుస్తోంది. ఈ చర్చల్లో ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై మళ్ళీ బాంబులు పడతాయ్ అంటూ ట్రంప్ హెచ్చరికలు చేశారు. బుధవారంలోగా ఒప్పందం చేసుకోవాలన్నారు.

# 21 నౌకలను వెనక్కి పంపించాం: అమెరికా



హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ పోర్టులనుంచి నౌకల రాకపోకలపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది. దిగ్బంధనం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 21 నౌకలను వెనక్కి పంపినట్టు తాజాగా అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది. అది ఈ మేరకు ఎక్స్లో పోస్టు పెట్టింది. అమెరికాకు చెంన గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ యూఎస్ఎ ఎస్ మైఖేల్ మర్ఫీ అరేబియా సముద్రంలో చురుకుగా గస్తీ కాస్తోందని సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఇరాన్ పోర్టుల్లోకి రావడానికి, బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోన్న నౌకలను తాము సమర్థవంతంగా అడ్డుకుంటున్నట్టు వెల్లడించింది. దిగ్బంధనం ప్రారంభమైన నాటినుంచి తమ ఆదేశాలకు కట్టుబడి ఇప్పటివరకు 21 నౌకలు వెనురిగాయని తెలిపింది. కాగా, హర్మూజ్ విషయంపై అమెరికా– ఇరాన్ మధ్య మరోసారి ఉక్రతలు తలెత్తాయి. జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. దీంతో వాణిజ్య నౌకల రాకపోకలకు అడ్డంకులు తొలగిపోయాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఈ విషయాన్ని స్వాగతించారు. అయితే, జలసంధి పూర్తిగా తెరిచినా ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీనిపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. దిగ్బంధనం కొనసాగితే.. హర్మూజ్ను మళ్లీ మూసేస్తామని హెచ్చరించింది.

## డీల్ కుదరకుంటే..
# మళ్లీ బాంబులే!

అమెరికా, ఇరాన్ దౌత్యవేత్తల మధ్య సోమవారం ఇస్లామాబాద్‌లో చర్చలు జరిగే అవకాశాలున్నాయి. ఆదివారం పాకిస్థాన్ రాజధానికి దౌత్యవేత్తలు చేరుకుంటారని అంచనా వేస్తున్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు అమెరికా, ఇరాన్ మధ్య తొలి దఫా చర్చలు జరిగిన విషయం తెలిసిందే. ఉద్రిక్తతలు తగ్గించే నేపథ్యంలో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గల్ఫ్ దేశాల్లో పర్యటించారు. ఖతార్ షేక్ తమిమ్ బిన్



హమ్మద్, టర్కీ అధ్యక్షుడు రీసెప్ తయ్యిప్ ఎర్డగోన్‌ను కలిశారు. ఇక పాక్ ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ ఇరాన్‌లో పర్యటించారు. ఆ దేశ విదేశాంగ మంత్రి అరగాచితో సంప్రదింపులు చేశారు. ఇరానీ పార్లమెంట్ స్పీకర్ భగేర్ ఘాలిబఫ్‌ను కూడా అసిమ్ మునీర్ కలిశారు. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు .. పాక్ తమవంతు ప్రయత్నం చేస్తోంది. ఏప్రిల్ 11, 12 తేదీల్లో ఇస్లామాబాద్‌లో తొలి దశ శాంతి చర్చలు జరిగిన విషయం తెలిసిందే. అమెరికా, ఇరాన్ మధ్య 40 రోజుల వార్ తర్వాత ఆ ప్రక్రియ జరిగింది. ఇరాన్, అమెరికా మధ్య పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహిస్తున్నది. ఒకవేళ బుధవారంలోగా డీల్ కుదరకుంటే, అప్పుడు సీజ్‌ఫైర్‌ను పొడిగిస్తారా? అని ఓ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ.. 'నాకు తెలియదు, కానీ సీజ్‌ఫైర్‌ను పొడిగించబోము. కానీ హర్మూజ్ జలసంధిలో మాత్రం నౌకల స్తంభన కొనసాగుతుంది. దురదృష్టవశాత్తు మళ్లీ బాంబింగ్ మొదలు పెట్టాల్సి రావొచ్చు' అని పేర్కొన్నారు.

# అమెరికా యూ-టర్న్!

### రష్యానుంచి చమురు కొనుగోలుకు మళ్లీ అనుమతి.. భారత్‌కు ఊరట

చమురు సంక్షోభంతో ఇబ్బంది పడుతున్న దేశాలకు ఊరటనిచ్చేలా అమెరికా నిర్ణయం తీసుకుంది.రష్యానుంచి చమురు కొనుగోలు చేసేందుకు ఇతర దేశాలకు అమెరికా అనుమతినిచ్చింది.ఇది ఇండియా సహా అనేక దేశాలకు ఊరట కలిగించే విషయం. గతంలోనే రష్యానుంచి చమురు కొనుగోలుపై ఆంక్షల్ని అమెరికా విధించింది. అనంతరం ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఆంక్షల్ని సడలించింది. తిరిగి మళ్లీ ఆంక్షలు విధించింది. ఇప్పుడు మళ్లీ యూటర్న్ తీసుకుని, రష్యానుంచి చమురు కొనుగోలుకు అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. మే 16 వరకు ఈ నిర్ణయం వర్తిస్తుందని అమెరికా తెలిపింది. అయితే, కొత్తగా చమురు కొనుగోలుపై కాకుండా, ఇప్పటికే సముద్రంపై రవాణాలో ఉన్న చమురును కొనుగోలు చేసేందుకే ఈ అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయం ఇండియాకు మేలు చేస్తుంది. ప్రస్తుతం గల్ఫ్ సంక్షోభం కారణంగా చమురు రవాణా నిలిచిపోయింది. హోర్ముజ్ జలసంధి తెరిచిన ప్పటికీ చమురు రావడానికి ఇంకా సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో రష్యానుంచి చమురు కొనుగోలు చేయడం ఇండియాకు చాలా కీలకం.మరోవైపు హోర్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా తగ్గాయి.

సగటున బ్యారెల్ చమురు ధర 90 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా ఆంక్షలు ఎత్తేసిన నేపథ్యంలో ఇండియా.. రష్యానుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తోంది. గతంలోకంటే మూడు రెట్లు చమురును ఇండియా కొనుగోలు చేసినట్టు నివేదికలు తెలుపుతున్నాయి. 5.3 బిలియన్ యూరోల విలువైన చమురు కొనుగోలు చేసినట్టు అంచనా. రష్యానుంచి అత్యధిక చమురు కొనుగోలు చేస్తున్న రెండో దేశం ఇండియానే.



చైతన్యరథం

# ఉత్కంఠపోరులో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం





- ఆర్సీబీ గెలుపును దూరం చేసిన ఆఖరి ఓవర్
- 5 బంతుల్లో 17 పరుగులు

ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో ఓటమిని నమోదు చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ లో ఆర్సీబీపై ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో గెలిచింది. ఆర్సీబీ నిర్దేశించిన 176 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ.. 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆఖరి ఓవర్ వేసిన రొమారియో షెఫర్డ్ 5 బంతుల్లో 17 పరుగులు సమర్పించుకున్నాడు. అప్పటివరకు ఆర్సీబీ వైపు విజయాన్ని డేవిడ్ మిల్లర్(22; 10 బంతుల్లో 2 సిక్సులు, 1 ఫోర్) అలవోకగా లాగేసుకున్నాడు. కేఎల్ రాహుల్(57), స్టబ్స్(60) హాఫ్ సెంచరీలతో చెలరేగారు కెప్టెన్ అక్షర్ పటేల్(26) రిటైర్డ్ హర్ట్గా వెనుదిరిగాడు. పాతుమ్ నిశాంక(1), కరుణ్ నాయర్ (5), సమీర్ రిజ్వి(2) మరోసారి విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3, కృనాల్ పాండ్య 1 వికెట్ తీసుకున్నారు. అంతుకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 8 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్(63; 38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లు) హాఫ్ సెంచరీ చేశాడు. విరాట్ కోహ్లీ(19), దేవదత్ పడిక్కల్(18), రజత్ పాటీదార్(8), టిమ్ డేవిడ్(26), రొమారియో షెఫర్డ్(1), జితేశ్ శర్మ(14), కృనాల్ పాండ్య(12) నిరాశపర్చారు. రసిక్ సలామ్ దార్(0), భువనేశ్వర్ కుమార్(3) నాటౌట్గా నిలిచారు. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2, ముకేశ్ కుమార్ 1, లుంగి ఎంగిడి 2, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీశారు.

## విచిత్రంగా ప్రవర్తించిన జస్ప్రీత్ బుమ్రా

టీమిండియా స్టార్ పేసర్, ముంబై ఇండియన్స్ ప్లేయర్ జస్ప్రీత్ బుమ్రాకు ఐపీఎల్2026 సీజన్ అంత ఆశాజనకంగా లేదు. ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచుల్లో ఒక్క వికెట్ కూడా తీయలేదు. అంతేకాకుండా ముంబై ఇండియన్స్ జట్టు తొలి మ్యాచ్ కేకేఆర్పై తప్ప.. మిగిలిన నాలుగు మ్యాచ్ల్లోనూ ఓటమిపాలైంది. చివరగా పంజాబ్ కింగ్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో



ముంబై ఓడిపోయింది. ఈ క్రమంలో జస్ప్రీత్ బుమ్రాకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఏప్రిల్ 12న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్కు సంబంధించిన బుమ్రా వీడియో ఒకటి సోషల్మీడియాలో వెలుగులోకి వచ్చింది. ఆ వీడియోలో బుమ్రా ప్రవర్తించిన తీరుతో అతడి మానసిక స్థితిపై అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఆ వీడియోలో బుమ్రా గట్టిగా అరుస్తూ కనిపించాడు. చాలా సేపు మైదానంలో తీవ్ర అసహనంగా కనిపించాడు. ఆ తర్వాత గ్రౌండ్లో ఉన్న బౌలింగ్ మార్కర్ను తీసి.. దూరంగా విసిరేశాడు. కాసేపు అక్కడే తిరుగుతూ.. మరో చోట ఉన్న బౌలింగ్ మార్కర్ను కాలితో గట్టిగా తన్నే ప్రయత్నం చేశాడు. బుమ్రా తీవ్ర నిరాశలో ఉన్నాడని, ఆట కంటే అతడి ఆరోగ్యం ముఖ్యమంటూ వీడియో చూసిన నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఆర్సీబీతో జరిగిన మ్యాచ్లో 18 పరుగుల తేడాతో ముంబై ఓడిన సంగతి తెలిసిందే. తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు 6 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ముంబై 222 పరుగు లు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్లో బుమ్రా తన నాలుగు ఓవర్లలో కేవలం 35 పరుగులు ఇచ్చాడు. అయితే మరోసారి వికెట్ తీయడంలో విఫలమయ్యాడు. మొత్తంగా ఎప్పుడూ నవ్వుతూ కనిపించే బుమ్రాను తీవ్ర నిరాశలో చూసిన అభిమానులు ఆందోళనకు గురయ్యారు.

# సీఎస్కే విజయలక్ష్యం 195

### - అభిషేక్, క్లాసెన్ హాఫ్ సెంచరీలు



ఐపీఎల్ 2026లో భాగంగా ఉప్పల్ స్టేడియంలో సన్రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన హైదరాబాద్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసింది. సీఎస్కేకి 195 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. విధ్వంసకర బ్యాటర్లు అభిషేక్ శర్మ(59; 22 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్లు), హెన్రిచ్ క్లాసెన్(59; 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్లు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. వీరిద్దరూ మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. ట్రావిస్ హెడ్(23) పర్వాలేదనిపించాడు. ఇషాన్ కిషన్(0), అనికేత్ వర్మ(2), నితీశ్కుమార్ రెడ్డి(12), సలీల్ అరోరా(13), లియామ్ లివింగ్ స్టోన్(1), శివాంగ్ కుమార్(12) తీవ్రంగా నిరాశపర్చారు. ప్రఫుల్ హింగే(0లి) నాటౌట్ గా నిలిచాడు. సీఎస్కే బౌలర్లలో అన్షుల్ కాంబోజ్ 3, జెమీ ఓవర్టన్ 3 చెలరేగారు. ముకేశ్ చౌదరి 2, గుర్జాప్నీత్ సింగ్ 1 వికెట్ పడగొట్టారు.

## నటి తాన్యాపై చాహల్ దావా



బాలీవుడ్ నటి తాన్యా ఛటర్జీపై టీమిండియా స్టార్ క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ పరువు నష్టం దావా వేశాడు. చాహల్ తనకు ఇన్స్టాలో ప్రైవేట్గా మెసేజ్లు పంపిస్తున్నాడంటూ తాన్యా ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. 'క్యూట్గా ఉన్నావ్' అంటూ చాహల్ తనకు నేరుగా మెసేజ్ చేసినట్లు స్క్రీన్ షాట్ను ఆమె మీడియాకు చూపించింది. అందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. ఈ నేపథ్యంలోనే తాన్యాపై చాహల్ పరువు నష్టం దావా వేసినట్టు తెలుస్తోంది. తాన్యా ఆరోపణల తర్వాత చాహల్పై నెటిజన్లు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దీంతో అతడి పీఆర్ టీమ్ ఆ వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించాలని కోరినట్టు తాన్యా పేర్కొంది. దీనిపై తాజాగా తాన్యా స్పందించింది. మెసేజ్ చేసిన చాహల్ను ఎవరూ ప్రశ్నించడం లేదని.. తనపై మాత్రమే ట్రోల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. చాహల్పై ఎంతో గౌరవం ఉందని తెలిపింది.



# ఐసీయూలో ఆఫ్ఘానిస్థాన్ స్టార్ క్రికెటర్



అఫ్గానిస్థాన్ మాజీ క్రికెటర్ షాపుర్ జద్రాన్ ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ప్రస్తుతం అతడు ఐసీయూలో చికిత్స తీసుకుంటున్నాడు. తెల్లరక్త కణాల సంఖ్య దారుణంగా పడిపోవడంతో అతడు కోలుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నట్టు వైద్యులు పేర్కొన్నారు. మరో 18 గంటలు గడిస్తే కానీ షాపుర్ ఆరోగ్య పరిస్థితి గురించి ఏమీ చెప్పలేమని వైద్యులు వెల్లడించారు. జద్రాన్ ఆరోగ్యంపై క్రికెట్ ప్రపంచం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. పాకిస్థాన్ మాజీ ప్లేయర్ కమ్రాన్ అక్మల్.. జద్రాన్ ఆస్పత్రిలో ఉన్న ఫోటోలను ఎక్స్ వేదికగా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. 'జద్రాన్ నాకు అన్నలాంటివాడు. అతను త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా ను' అని సోషల్ మీడియాలో పేర్కొన్నాడు. ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది కూడా జద్రాన్ పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. 'జద్రాన్ సోదరుడితో మాట్లాడాను. అతని పరిస్థితి వినగానే చాలా బాధేసింది. మైదానంలో జట్టు గెలుపు కోసం పోరాడినట్లే తన చావుతో కూడా పోరాడి గెలవాలి. జద్రాన్ త్వరగా కోలుకుంటాడని ఆశిస్తున్నాను' అని తెలిపాడు. జద్రాన్ 2009లో క్రికెట్ అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్ను నెదర్లాండ్స్తో ఆడాడు. అఫ్గానిస్థాన్ తరఫున అతడు 80 అంతర్జాతీయ మ్యాచ్లు ఆడాడు. వన్డేల్లో 44 మ్యాచ్లు ఆడి 44 వికెట్లు, టీ20ల్లో 36 మ్యాచ్లు ఆడి 27 వికెట్లు సాధించాడు. ఎడమచేతి పేస్ బౌలర్గా తనదైన ముద్ర వేసిన జద్రాన్.. అఫ్గానిస్థాన్ క్రికెట్ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం ప్రాణాలతో పోరాడుతున్న ఈ మాజీ స్టార్ బౌలర్ త్వరగా కోలుకోవాలని క్రికెట్ ప్రపంచం అంతా ప్రార్థిస్తోంది.

చైతన్య రథం సినిమా
ఆదివారం 19 ఏప్రిల్ 2026 X

# 'స్వయంభు'.. కొలిక్కివచ్చేది అప్పుడే



టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ హీరోగా నభానటేష్ హీరోయిన్‌గా దర్శకుడు భరత్ కృష్ణమాచారి తెరకెక్కించిన భారీ హిస్టారికల్ పీరియాడిక్ వండర్ చిత్రమే 'స్వయంభు'. నిఖిల్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో చేసిన సినిమా షూటింగ్ అంతా పూర్తి చేసుకుంది కానీ ప్రస్తుతం ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ దశలోనే ఉంది. ఇదిలా ఉండగా స్వయంభు విడుదల ఈ ఏప్రిల్ లోనే కావాల్సి ఉంది, కానీ వాయిదా పడింది.

సినిమానుంచి కంటెంట్ కూడా వస్తుంది కానీ రిలీజ్ డేట్ మాత్రం మేకర్స్ ఇంకా డిసైడ్ చేయలేకపోతున్నారట. ఈ సినిమా మెయిన్‌గా గ్రాఫిక్స్ అవుట్ పుట్ పైనే థియేట్రికల్ రిలీజ్ డేట్ ఆధారపడి ఉందట. విజువల్ ఎఫెక్ట్స్ పర్ఫెక్ట్‌గా వస్తేగాని డేట్‌ని లాక్ చేయడం కుదరదని అంటున్నారు. ఇదివరకే వచ్చిన టీజర్‌లో విజువల్స్‌కి మిక్స్ రెస్పాన్స్ వచ్చింది. బహుశా అందుకే మేకర్స్ మరింత కేర్ తీసుకుంటున్నారు కాబోలు. మరి ఈ అవైటెడ్ సినిమా డేట్ ఎప్పటికి ఖరారు అవుతుందో చూడాలి.

# మే 8న థియేటర్లకు రేజర్




టాలీవుడ్ విలక్షణ నటుడు, దర్శకుడు రవిబాబు స్వీయ దర్శకత్వంలో ప్రధాన పాత్ర పోషిస్తూ రూపొందించిన చిత్రం 'రేజర్'. ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. క్రైమ్ మరియు యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన సినిమా ట్రైలర్‌ను చూస్తుంటే.. ఈ చిత్ర కథాంశం ఒక చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ఓ వ్యక్తి శక్తివంతమైన రాజకీయ, నేర వ్యవస్థతో చేసే పోరాటం చుట్టూ తిరుగుతుంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో రవిబాబు అత్యంత భయంకరంగా, రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను పెంచేశారు. గతంలో 'అవును', 'నచ్చావులే' వంటి వైవిధ్యమైన చిత్రాలను అందించిన రవిబాబు, ఈసారీ సరికొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారు. మరోవైపు ఈ చిత్రం విడుదల తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. మే 8న రవిబాబు తండ్రి, దివంగత ప్రముఖ నటుడు చలపతిరావు జయంతి కావడంతో, ఆయన జ్ఞాపకార్థం అదే రోజున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించారు. ఈ చిత్రాన్ని సురేష్ బాబు సమర్పణలో ఫ్లయింగ్ ఫ్రాగ్స్ మరియు సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించాయి. రవిబాబు దర్శకత్వం వహించడమే కాకుండా కథను కూడా ఆయనే అందించారు. చిత్రానికి ఎస్ఎస్ రాజేష్ సంగీతం అందించగా, చరణ్ మాధవనేని ఛాయాగ్రాహకుడిగా, సతీష్ పోలోజు యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వేసవి కానుకగా విడుదలవుతున్న ఈ 'రేజర్' బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు ప్రభావం చూపుతుందో చూడాలి.

# మైసా కోసం రష్మిక కసరత్తులు



నేషనల్ క్రష్ రష్మిక మందన్న పెళ్లి తర్వాత మళ్లీ ప్రొఫెషినల్ లైఫ్‌లో బిజీ అయ్యింది. ఇదివరకు సినిమాలన్నీ ఒకెత్తు.. ఇప్పుడు చేస్తున్న 'మైసా' మరొక ఎత్తట. అందుకే -ఈ సినిమా కోసం ఎన్నడూలేని విధమైన డెడికేషన్‌ని రష్మిక చూపిస్తుంది. రోజుకు 8 గంటల కఠిన శిక్షణ తీసుకుంటున్న రష్మిక విజువల్స్ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. కొత్త దర్శకుడు రవీంద్ర పుల్లె దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న సినిమాలో రష్మిక ఒక గోండు గిరిజన యువతిగా కనిపించనుంది. పాత్ర డిమాండ్ మేరకు అటు ఎమోషనల్‌గా, ఇటు ఫిజికల్‌గా తనను తాను పూర్తిగా మార్చుకునే పనిలో పడింది. ఇందులో భాగంగానే ప్రస్తుతం బ్యాంకాక్‌లో కఠినమైన యాక్షన్ బూట్ క్యాంప్‌లో పాల్గొంటోంది. రోజుకు దాదాపు 8 గంటలపాటు హ్యాండ్-టు-హ్యాండ్ కంబాట్, హై-స్పీడ్ యాక్షన్, స్టంట్స్ నేర్చుకుంటోంది. గ్లోబల్ ఎక్స్‌పర్ట్స్ సమక్షంలో సాగుతున్న ఈ ట్రైనింగ్‌లో రష్మిక డెడికేషన్ ఏస్థాయిలో ఉందో అక్కడినుంచి వస్తున్న ఫోటోలు స్పష్టం చేస్తున్నాయి. ఎప్పుడూ నవ్వుతూ, చాలా సాఫ్ట్‌గా కనిపించే రష్మిక.. ఇప్పుడు పూర్తిగా కండలు తిరిగిన ఫైటర్‌లా మారిపోతోంది.

త్వరలోనే కేరళలో 16 రోజులపాటు సాగే కీలకమైన యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్ కోసమే ఇంట ర్నేషనల్ స్టంట్ డైరెక్టర్ ఆండీ లాంగ్ పర్యవేక్షణలో రష్మిక ఈ రేంజ్‌లో చెమ టోడుస్తోంది. లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ సినిమాల్లో 'మైసా' ఒక కొత్త బెంచ్ మార్క్ సెట్ చేస్తుందని చిత్ర యూనిట్ బలంగా నమ్ముతోంది. ఈ సినిమాలో ఈశ్వరీరావు, గురు సోమసుందరం, రావు రమేష్‌లాంటి సీనియర్ నటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జేక్స్ బిజోయ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, శ్రేయాస్ పి కృష్ణ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా తనలోని అసలైన నటిని, ఫైటర్‌ని బయటికి తీసేందుకు రష్మిక చేస్తున్న ఈ ప్రయోగం కచ్చితంగా ఆమె కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోవడం ఖాయమనిపిస్తోంది.

# వెరైటీ పోస్టర్‌తో విజయ్ ప్రాజెక్టు



టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ ఇప్పుడు రూట్ మార్చి సాలిడ్ లైనప్‌ని సిద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. క్రేజీ ప్రాజెక్ట్‌లు రౌడీ జనార్దన అలాగే రణబాలి అంటూ భారీ ప్రాజెక్ట్‌లు చేస్తున్న విజయ్ దేవరకొండనుంచి మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ ఇప్పుడు అనౌన్స్అయ్యింది.తన మొదటి సినిమా హాయ్ నాన్నతోనే మంచి ఫేమ్ అందుకున్న దర్శకుడు శౌర్యువ్‌తో ఇపుడు విజయ్ తనతదుపరి సినిమాని అనౌన్స్ చేయడం విశేషం. పైగా దీనిని ఒక స్ట్రైకింగ్ పోస్టర్‌తో రివీల్ చేయడం విశేషం. విజయ్ అండ్ సినిమా గ్యాంగ్ అంతా తమ తమ ఆయుధాలతో కలిసి నడుస్తూ వస్తున్నట్టుగా ఇందులో కనిపిస్తున్నారు. ఇక ఇందులో ఇంట్రెస్టింగ్ లైన్ కూడాఉంది.'ఇప్పటి కోపం అంతా ఒకప్పటి ప్రేమ' అంటూ చెబుతున్నారు. దీనితో వీరి కాంబినేషన్ నుంచి ఓ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ రాబోతుందని చెప్పవచ్చు. ఇక ఈ సినిమాకి కూడా హేశం అబ్దుల్ వాహబ్ సంగీతం అందించనుండగా..అదే 'హాయ్ నాన్న' నిర్మాణ సంస్థ వైరా ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణం వహిస్తున్నారు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన బన్నీ



వివిధ మాధ్యమాల్లో తన పేరు, ఫొటోలు, గొంతు, వ్యక్తిగత లక్షణాల్ని అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ప్రముఖ కథానాయకుడు అల్లు అర్జున్ ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన అభ్యర్థనను న్యాయస్థానం స్వీకరించింది. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరపున సీనియర్ అడ్వకేట్ స్వాతి సుకుమార్ వాదనలు వినిపిస్తూ.. నిందితులు అర్జున్ ఫొటోలతో వస్తువుల్ని విక్రయించారని, అభ్యంతరకరమైన పోర్నోగ్రాఫిక్ మెటీరియల్‌ను ప్రచారంలోకి తెచ్చారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 'ఫేక్ కాల్ పుష్ప' అనే మొబైల్ యాప్ పై అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ యాప్ ద్వారా అల్లు అర్జున్ ఏఐ రూపంతో వీడియో కాల్ మాట్లాడ వచ్చని, దీనివల్ల ఎవరైనా మోసాలకు పాల్పడే అవకాశముందని, ఇది నటుడి ప్రతిష్ఠకు భంగం కలిగించడమే కాకుండా.. ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని వివరించారు. దీనిపై ఫ్రాంక్లీ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున హాజరైన న్యాయవాది.. తమ సంస్థ కేవలం మధ్యవర్తి మాత్రమేనని.. దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే ఆ లింక్ తొలగించినట్టు కోర్టుకు తెలిపారు. దీంతో మూడు రోజుల్లోగా కంప్లయన్స్ రిపోర్టు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

# వేటగాడే.. స్వయంగా వేటగా మారితే!

బాలీవుడ్ విలక్షణ నటుడు ఆయుష్మాన్ ఖురానా కథానాయకుడిగా రూపొందుతున్న 'పతి పత్ని ఔర్ వో దో' చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. శనివారం మేకర్స్ ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేయడంతోపాటు, విడుదల తేదీని కూడా అధికారికంగా ప్రకటించారు. 2019లో కార్తీక్ ఆర్యన్ హీరోగా వచ్చి సూపర్ హిట్ సాధించిన 'పతి పత్ని ఔర్ వో' చిత్రానికి ఇది సీక్వెల్‌గా రానుంది. తాజాగా విడుదలైన పోస్టర్‌లో ఆయుష్మాన్ ఖురానా 'ప్రజాపతి పాండే' అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఖాకీ యూనిఫాంలో ఉన్న ఆయన, ఒక బంగారు రంగు నెట్‌లో చిక్కుకుని భయంతో ఉండగా, పక్కనే చిరుతపులి ప్రశాంతంగా కూర్చుని ఉండటం పోస్టర్‌పై ఆసక్తిని రేకెత్తిస్తోంది. "శికారీ ఖుద్ హోగయా శికార్! అంటూ ఆయుష్మాన్ ఈపోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్న క్రేజీ ప్రాజెక్టులో ఆయుష్మాన్ సరసన సారా అలీఖాన్,రకుల్ ప్రీత్‌సింగ్, వామికా గబ్బి ముగ్గురు కథానాయికలు. వీరి ముగ్గురి వలన ప్రజాపతి పాండే జీవితం ఎలాంటి గందరగోళంలో పడింది అనే అంశంపై ఈ చిత్రం ఉండబోతోంది. టీ-సిరీస్ మరియు బీఆర్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న భారీ కామెడీ ఎంటర్‌టైనర్ మే 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. గతంలో వచ్చిన మొదటి భాగం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన నేపథ్యంలో, ఇప్పుడు ఆయుష్మాన్ తన మార్క్ కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తారో అని బాలీవుడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

